RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

సంపుటి : 28 ‖ సంచిక :82 ‖ హైదరాబాద్ ‖ బుధవారం, ఏప్రిల్ 09, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 9247698676

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676



## బీజేపీ బాస్‌గా
# డీకే అరుణ?

**బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్**

**డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.**

**డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట**

**కాంగ్రెస్ హోల్డ్ లో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని సైతం దగ్గర చేసుకునేందుకు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే ఆలోచనలను పరిశీలిస్తున్నారట.**

హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించాయి. అందులో ప్రధానంగా ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాం చరందర్ రావు, మురళీధర్ రావు, రఘునంధన్ రావు పేర్లు ఉన్నాయి. కొంతకాలంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు కూడా వినిపిస్తుంది. అయితే బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్ గా పరిశీలిస్తుందంట.దేశాన్ని యూనిట్ గా తీసుకుంటే వాటిలో కొన్ని రాష్ట్రాలకు మహిళా అధ్యక్షురాళ్లను సైతం పెట్టాలన్నది బీజేపీ జాతీయ నాయకత్వం ఆలోచనలో ఉందట. దానికి రాష్ట్రంలో ఉన్న ఈక్వేషన్స్ కూడా తోడు కావడంతో డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతలతో పాటు పార్టీ శ్రేణులు కూడా వివిధ గ్రూపులుగా విడిపోయారంట. తమకే అధ్యక్ష పదవి ఇవ్వాలని నాయకులు అంటుండగా.. తమ నాయకుడు అయితేనే పార్టీని సమర్ధవంతంగా నడపగలడని పార్టీ శ్రేణులు వాదించుకుంటున్నారంట . డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట.దీనికి తోడు డీకే అరుణకు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడంతో ఆమె పేరు బలంగా వినిపిస్తుందంట. డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే మిగతా నేతలు ఎవరూ వ్యతిరేకించరన్న చర్చ సైతం రాష్ట్ర కార్యాలయంలో సాగుతోందంట. డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అంశంలో పార్టీ అంతర్గత అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలు కూడా ఆమెకు కలిసి వస్తున్నాయట. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడం, అక్కడ నుంచి కాంగ్రెస్ కు చెక్ పెట్టి మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలవడం డీకే అరుణకు కలిసి వస్తుందట. కాంగ్రెస్ హోల్డ్ లో



## జీరో శాతానికి పడిపోయిన
# జీఎస్టీ వృద్ధిరేటు

- దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది
- దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉంది
- 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్

జీఎస్టీ వృద్ధిరేటు జీరో శాతానికి పడిపోవడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 మార్చి నెల అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమని తేలిపోయింది. మా సలహాలు, హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాలేదు అని హరీశ్‌రావు తెలిపారు. దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉంది. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి -



## ఏఐ చేతుల్లో పిల్లల ఎదుగుదల

- ఒడిశాలో శ్రీకారం
- పిల్లల సమగ్ర ఎదుగుదలను పర్యవేక్షించేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సాధనాన్ని అభివృద్ధి చేసేందుకు ఒడిశా ప్రభుత్వం ప్రత్యేక పైలట్ ప్రోగ్రామ్
- వినూత్న విధానం ఆంత్రోపోమెట్రిక్ అంచనాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, పోషకాహార లోపాన్ని ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది.

## పది నిమిషాల్లోనే
# రిజిస్ట్రేషన్

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- ఏప్రిల్ 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్
- తొలుత ప్రయోగాత్మకంగా 22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ అమల్లోకి వస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ప్రారంభంలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా 10-15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. పత్రాల రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే అవసరం లేకుండా ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు ఈరోజు విడుదల చేసిన ప్రకటనలో మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లోని అజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట, మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్, -



## భారత్‌లో డేంజరెస్‌గా
# డయాబెటిస్!

- ఐడీఎఫ్ నివేదికలో సంచలన విషయాలు..!
- రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో ఆందోళనకరంగా డయాబెటిస్ రోగులు పెరిగే అవకాశం
- మారుతూ వస్తున్న జీవనశైలి కారణంగా దీర్ఘకాలిక వ్యాధుల
- ఇండియన్ డయాబెటిస్ ఫెడరేషన్ ఇటీవల నివేదికలో భయంకరమైన విషయాలు
- 2050 నాటికి ఈ సంఖ్య 853 మిలియన్లకు పెరుగుతుందని అంచనా.




## అమలులోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

- నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం
- గతవారం పార్లమెంట్ ఉభయసభలు సవరణ చట్టాన్ని ఆమోదించి.. రాష్ట్రపతికి పంపిన విషయం తెలిసిందే
- రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం ఆమోదించగా.. ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయం ప్రకటించలేదు
- రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్

# రేవంత్, కేటీఆర్ జాన్ జబ్బలు

- హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు.
- ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంతే
- చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లపై మరోసారి మండిపడ్డారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్.' రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు. ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంతే. చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను -

# సంపాదకీయం

## ఆదివాసీలపై దమనకాండ

దేశవ్యాప్తంగా కోట్లాది మంద గిరిజనులను ప్రభావితం చేస్తున్న అటవీ హక్కుల చట్టం 2006కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై 2025 ఏప్రిల్ -2 న సుప్రీం కోర్టులో మరలా విచారణకు వచ్చింది. పిటిషన్‌దారులు చట్టం రాజ్యాంగ చట్టబద్ధతను ప్రశ్నించారు. భారత దేశంలోని అటవీ ప్రాంతంలో లేదా దాని సమీపంలో అనేక షెడ్యూల్డ్ తెగలతో సహా 25 కోట్ల మంది నివసిస్తున్నారు. వీరిలో 10 కోట్ల పైగా ఆదివాసీ గిరిజనులున్నారు. ప్రాచీన కాలంనుండి దేశంలోని గిరిజన వర్గాలు అడవులతో పెనవేసుకుని జీవిస్తున్నారు. వారి జీవన విధానం, ఉనికి అడవిపై ఆధారపడి ఉంది. అడవిపై గిరిజనుల హక్కులను వలస పాలకుల నుంచి నేటి దేశపాలకుల వరకు నిరాకరిస్తూనే ఉన్నారు. భారతీయ అటవీ చట్టం 1927 , వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్ ) యాక్ట్ 1972 ఏ ప్రాంతాన్నైనా రక్షిత అడవిగా లేదా గ్రామ అడవిగా ప్రకటించటానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ఈ అధికారంతో జాతీయ ఉద్యానవనం, వన్యప్రాణుల అభయారణ్యం, టైగర్ రిజర్వు ఫారెస్టు ప్రాంతాలుగా ప్రకటించి గిరిజనులను ఆ ప్రాంతాలనుంచి తొలగించే చర్యలను పాలక ప్రభుత్వాల పూనుకుంటున్నాయి. పై పరిస్థితుల కారణంగా లక్షలాది మంది గిరిజనులు తమ సొంత భూమిలో, ఇళ్లలో ఆక్రమణదారులుగా ముద్రపడి వేధింపులు, బహిష్కరణలు మొదలైన వాటికి గురౌతున్నారు. తరతరాలుగా అడవిపై ఉన్న తమ హక్కును కాలరాస్తున్న వలస పాలకులకు, వారి అడుగుజాడల్లో నడుస్తున్న దేశీయ పాలకులకు వ్యతిరేకం సుదీర్ఘకాలంగా చేసిన పోరాటాలు చేసిన ఫలితమే అటవీ హక్కుల చట్టం. ఈ చట్టాన్ని యుపిఎ ప్రభుత్వం 18- డిసెంబర్, 2006న పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. 2007 డిసెంబర్, -31న ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టాన్ని గిరిజన హక్కుల చట్టం, గిరిజన భూమి చట్టం అని కూడ పిలుస్తారు. 1 జనవరి, -2008న ఈ చట్టం విధానపరమైన అంశాలను భర్తీ చేయటానికి గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ రూపొందించిన నోటిఫికేషన్ వెలువడింది. ఈ చట్టం ద్వారా అర్హత కలిగిన గిరిజనులకు 13 హక్కులు కల్పిస్తున్నట్లు చెప్పటం జరిగింది. వీటిల్లో భూమి, అటవీ ఉత్పత్తులు, అడవుల నిర్వహణ మొదలగు అంశాలు ఉన్నాయి. చట్టయోగ్యమైన ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల అటవీ భూమికి చట్టబద్ధ హక్కులు ఇస్తారు. అటవీ భూమిసాగు చేస్తున్నట్లు గిరిజనులే నిరూపించుకోవాలి. చాలా మంది అమాయక గిరిజనులకు అలా నిరూపించుకునే ఆధారాలు ఉండవు. ఫలితంగా చాలా గిరిజన కుటుంబాలు భూమికి దూరమవుతాయి. చట్టంలో గిరిజనేతరులకు కూడా భూమిని పొందే అవకాశాలు కల్పించారు. ఫలితంగా గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనేతురుల పరమవుతాయి. అటవీ హక్కు చట్టం అమల్లోకి వచ్చినప్పుడు అటవీ పరిరక్షకులుగా చెప్పుకునేవారు, రిటైర్డ్ అటవీ శాఖ అధికారులు, అటవీ అధికారులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు హైకోర్టు, సుప్రీం కోర్టులో అనేక పిటిషన్లు దాఖలు చేశారు. 2008 మార్చిలో వైల్డ్ లైఫ్ ఫస్ట్, నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, టైగర్ రీసెర్స్ అండ్ కన్జర్వేషన్ ట్రస్, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు కూడా ఉన్నాయి. పిటిషనర్లు చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేశారు. 2015 జనవరిలో ఈ కేసులను వైల్డ్ లైఫ్ ఫస్ట్, ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇతరులు కలిసి విచారణ కోసం సుప్రీం కోర్టుకు బదిలీచేశారు. 2016లో అటవీ హక్కుల చట్టం కింద ఇప్పటివరకు భూ హక్కుల తిరస్కారానికి గురైన కుటుంబాలను, ఆ భూములనుంచి ఖాళీ చేయించటానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని చట్ట వ్యతిరేకులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను ఆదేశిస్తూ 13 ఫిబ్రవరి -2019న మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. భూహక్కుల తిరస్కరణకు గురైనవారిని తొలగించటానికి తీసుకున్నచర్యల గురించి కోర్టుకు తెలియచేయాలని ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం సాగు చేసుకుంటున్న 17 లక్షల గిరిజన కుటుంబాలు భూముల నుంచి తొలగించబడతారు. సుప్రీం కోర్టు నిర్ణయంపై గిరిజనుల్లో తీవ్రవ్యతిరేకత ఏర్పడింది. దేశవ్యాప్తంగా పెద్దఎత్తున గిరిజనులు ఆందోళనలు చేశారు. మోడీ ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేశా రు. ఫలితంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందించటంతో సుప్రీం కోర్టు 28- ఫిబ్రవరి 2019న తన తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. అటవీ హక్కుల చట్టాన్ని గిరిజనుల పోరాటాన్ని పక్కదారి పట్టించడానకే యుపిఎ ప్రభుత్వం చేసిందే గాని దాన్ని సక్రమంగా అమలు జరపాలన ఉద్దేశం లేకపోగా దాన్ని నీరుకార్చే విధంగా వ్యవహరించింది. మాజీ అటవీ అధికారులు, అటవీ శాఖ, కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేయటం అందులో భాగమే. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా అటవీశాఖ చట్టానికి వ్యతిరేకంగా కోర్టుకు ఎలా వ్యతిరేక పిటిషన్ వేస్తారు. చట్టం వల్ల అడవులు నాశనమై, పర్యావరణం దెబ్బతింటుందని గగ్గోలు పెట్టే స్వచ్ఛంద సంస్థలు, కొందరు వ్యక్తులు అటవీ విధ్వంసానికి, పర్యావరణ కాలుష్యానికి బహుళజాతి సంస్థలు, బడా పారిశ్రామికవేత్తలే కారణమన్న వాస్తవాన్ని మరుగుపరుస్తూ వాటి దోపిడీకి మద్దతు పలుకుతున్నారు. గిరిజనులే అడవులకు రక్షణగా ఉన్న వాస్తవంపై దాడి చేస్తున్నారు. దేశంలోని అడవుల స్థితిపై ఫిబ్రవరి 2019న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం 201318 మధ్య 3,015 చ.కి. అటవీ భూమిని మైనింగ్, ఇతర ప్రాజెక్టుల కోసం మళ్లించారని, గిరిజనులు అడవులను నాశనం చేసినట్లు ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఇటీవల పర్యావరణ పరిరక్షణ చట్టాల్లో సడలింపు దేశవ్యాప్తంగా అడవుల వనరులు దోపిడీకి, భారీ నిర్మాణ ప్రాజెక్టులు పెరగటానికి దారితీసి అటవీ విస్తీర్ణత తగ్గటానికి కారణంగా ఉంది. భారతదేశం కూడా సంతకం చేసిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (సిఓపి పార్టీల సమావేశం), ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్),సిబిడి, గ్లోబల్ బయోడైవర్సిటీ, చట్టంలో ప్రపంచ విధాన చర్చలు, అడవులు, జీవవైవిధ్య నిర్వహణ పాలన రక్షణ కోసం ఆదివాసీ సముదాయాలకు ఉన్న సాంప్రదాయ హక్కులను బలోపేతం చేయాలని పిలుపు ఇచ్చాయి. సమావేశ పిలుపుకు భిన్నంగా గిరిజనుల సాంప్రదాయ హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నది. అటవీ హక్కుల సవరణ చట్టంచేసి అటవీ భూములను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే విధానాలను చట్టంలో చేర్చింది. గ్రామసభల నిర్ణయాలను పక్కనపెట్టింది. అటవీ భూముల్లో ఏవైనా మార్పులు జరిగే ముందు గ్రామ సభల లిఖితపూర్వక అనుమతి పొందాలని నిర్ధారిస్తూ 2009 లో సర్క్యులర్ జారీ చేయబడింది. ఈ సర్క్యులర్ భిన్నంగా ప్రధాని మోడీ కార్యాలయం అన్ని సందర్భాల్లోనూ గ్రామ సభల అనుమతి అవసరం లేదని సంబంధిత మంత్రిత్వ శాఖకు సూచించటం ద్వారా చట్టాన్ని నీరుగార్చటానికి పూనుకుంది. పర్యావరణ, గిరిజన మంత్రిత్వ శాఖలు ఈ మార్పులను అంగీకరించాయి. అయితే సుప్రీం కోర్టు దాన్ని వ్యతిరేకించి గ్రామసభల హక్కులను తిరిగి పేర్కొంది. భారతదేశ అటవీ పాలన విధానం, అటవీ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేసింది. ఇటీవల సంవత్సరాల్లో అటవీ, పర్యావరణ చట్టాలను నీరుగార్చటం వల్ల పారిశ్రామిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పేరుతో గత 15 సంవత్సరాల్లో 3 లక్షల హెక్టార్లకు పైగా అటవీ భూమిని కేంద్ర ప్రభుత్వాలు మళ్లించాయి. 60 వేల హెక్టార్లు భూమిని మైనింగ్ తవ్వకాలకు పారిశ్రామిక వేత్తల కేటాయించారు. అటవీ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేసిన వారంతా తరతరాలుగా అడవిపై గిరిజనుల హక్కును వ్యతిరేకిస్తూ, బడా పారిశ్రామికవేత్తల దోపిడీకి మద్దతుగా నిలబడుతున్నారు. తద్వారా అడవి విధ్వంసకారులతో చేతులు కలుపుతున్నారు. 2- ఏప్రిల్, 2025 మరలా అటవీ హక్కుల చట్టం సుప్రీం కోర్టు విచారణకు వచ్చింది. వెనకబడిన అమాయక గిరిజనులకు భూమి పత్రాలు పొందాలన్నది తెలియదు.

సాగు చేసుకుంటున్న భూమి తనదే గదా అన్నది మాత్రమే తెలుసు. ఇలాంటి అమాయక గిరిజనులు భూమి హక్కులు నిరూపించుకోలేదనే పేరుతో అడవినుంచి తొలగించటానికి సుప్రీం కోర్టు నిరాకరించటం న్యాయబద్ధగా ఉంటుంది. గ్రామసభల ద్వారా భూమి హక్కుల నిర్ధారించాలని, గిరిజనేతర అటవీ ఆక్రమణదారులను భూములనుండి తొలగించాలని, అడవిపై గిరిజనుల హక్కును గుర్తించాలని యావన్మంది గిరిజనులు ఉద్యమించాలి.

# పోరాట యోధుడు నర్రా రాఘవరెడ్డి

ఆయన కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన ఒక రాజీలేని పోరాట యోధుడు. అలుపెరుగని కమ్యూనిస్టు ధీరుడు. కమ్యూనిస్టు ప్రమాణాలను ప్రాణంగా భావించిన ఆదర్శమూర్తి. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజల మనిషి. అణగారిన వర్గాల పక్షపాతిగా, కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన నేత. ఆరు సార్లు చట్టసభకు ఎన్నికైన మచ్చలేని ప్రజాప్రతినిధి. కమ్యూనిస్టుగా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆ ఆదర్శ నేతనే నర్రా రాఘవరెడ్డి. నర్రా రాఘవ రెడ్డి ప్రజా జీవితం అత్యంత పారదర్శకం. ఆయన అతి సాధారణ జీవితం రాజకీయ నేతలకు ఆదర్శం. నర్రా రాఘవరెడ్డి ఆదర్శ కమ్యూనిస్టు, కడు బీదరికంలో పుట్టి, అంతంత మాత్రం చదువుతో జీవ నం కోసం వలసవెళ్లి మిల్లు కార్మికునిగా జీవితం ఆరంభించిన రాఘవరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా, కార్యకర్తగా, నేతగా ఎదిగారు. నిరంతరం ప్రజల మధ్య మసలుతూ, వారి సమస్యలను ఆకళింపు చేసుకొని, ఆ అధికా రులు పాలకుల వద్దకు నిర్భయంగా తీసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తుండే చిత్తశుద్ధి కలిగిన రాజకీయ నాయకుడు. సిపిఎం శాసనసభా పక్ష నేతగా పనిచేసిన నర్రా రాఘవరెడ్డి నాల్గవ తరగతి వరకు మాత్రమే విద్యా భ్యాసం చేసినా, బాల్యం నుండే విప్లవ భావజాలాన్ని ఒంటబట్టించుకున్నారు. 1945 ప్రాంతంలో మజ్దూర్ యూనియన్ కమ్యూనిస్టులో చేరిన నర్రా ఇల్లు విడిచి ముంబయికి వెళ్లి అక్కడ కూలీగా పనిచేస్తు కార్మిక హక్కుల కోసం పోరాడి కార్మిక నేతగా గుర్తింపు సాధించారు. తల్లి మరణంతో తిరిగి ఏనిమిదేళ్లకు స్వగ్రామానికి చేరుకున్న నర్రా 1950లో సిపిఐ పార్టీ సభ్యుడిగా చేరారు. కళాకారుడిగా, జానపద సంభాషణలు, చతురోక్తులు, సామెతలు, పిట్టకథలతో అనర్గళంగా మాట్లాడే నర్రా మాటలకు గ్రామీణులు ఆకర్షితులై ఆయనను అనుసరించారు. 1950లో సిపిఐ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా పనిచేసిన నర్రా 1959లో వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల మండలం శివనేనిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1964 ఎన్నికల్లో తిరిగి సర్పంచ్‌గా గెలిచిన నర్రా మరోసారి జడ్పీలో ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 1967లో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా నకిరేకల్ శాసన సభ నుండి సిపిఎం అభ్యర్ధిగా పోటీ చేసిన నర్రా రాఘవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్ధి ఎం.కమలమ్మపై గెలిచి తొలిసారి శాసన సభలో అడుగుపెట్టారు. 1972లో జరిగిన ఎన్నికల్లో నకిరేకల్ స్థానం నుండి పోటీచేసిన నర్రా కాంగ్రెస్ అభ్యర్ధి ఎం.కమలమ్మ చేతిలో ఓటమి పాలయి, 1978, 1983, 1985, 1989, 1994 ఎన్నికల్లో వరుసగా ఐదు సార్లు నకిరేకల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నర్రా రాఘవరెడ్డి 1924 సంవత్స రంలో చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా కమలమ్మ – రాంరెడ్డిలకు దంపతు లకు జన్మించారు. చిరు ప్రాయంలోనే తల్లి కమలమ్మ మరణించడం, తండ్రి పెంపకానికి దూరమై, పెద నాయన నర్రా వెంకటరామిరెడ్డి వద్ద పెరగడం, వెంకట రామిరెడ్డి చనిపోయాక మళ్లీ కన్న తండ్రి రాంరెడ్డి దగ్గరే ఉండాల్సి రావడం, పరిస్థితుల ప్రభావం వల్ల బతుకు దెరువునెతుకుంటూ ఊరొదిలి బొంబాయికి వలస వెళ్లారు. బొంబాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని, బట్టల మిల్లులో కార్మికుడుగా చేరారు. కార్మికులకు కనీస హక్కులేని కాలమది. కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలు ఆలకించని పరిస్థితులుండేవి. కార్మికుల బాధలు తీర్చడానికి కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా 'లాల్‌బావుటా' బలమైన కార్మిక సంఘంగా పనిచేసేది. అందులో సభ్యుడుగా చేరిన నర్రా చురుకైన పాత్ర పోషించారు. కంపెనీలు మూతపడడం... 8 ఏళ్ల తర్వాత నర్రా తిరిగి సొంత ఊరొచ్చారు. బొంబాయిలో లాల్‌బావుటాలో పనిచేస్తున్న రోజుల్లోనే కమ్యూనిస్టు సిద్ధాంత పరిజ్ఞానాన్ని జీర్ణించుకున్న నర్రా జిల్లాకు వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 1949లో వట్టిమర్తి గ్రామంలో యువజన సంఘం స్థాపించి అధ్యక్షులుగా పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేశారు. 1950లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత తాలూకా కమిటీ సభ్యునిగా ఎన్నికై ప్రజల, కార్యకర్తలతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నారు. జిల్లాకు వచ్చాక గ్రామాల్లో క్షేత్ర స్థాయి కార్యకర్తగా పనిచేశారు. క్రమశిక్షణ, పట్టుదల, కార్యదక్షత కలిగిన నర్రా సిపిఎంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. సర్పంచ్ మొదలుకుని శాసన సభసభ్యుని వరకు అనేక పర్యాయాలు గెలుపొంది ప్రజల వాణిని చట్ట సభల్లో వినిపించారు. ప్రజా ఉద్యమ నిర్మాతగా, ప్రజా ప్రతినిధిగా,పాలక వర్గాలకు జంకు పుట్టించారు. శాసనాల రూపకల్పన, వాటి అమలులో జరుగుతోన్న తప్పిదాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ ప్రతినిధులు, అధికారు లకు దిశా దశ నిర్దేశించిన సందర్భాలనేకం ఉన్నాయి. నర్రా రాఘవరెడ్డి యాభై ఏళ్ల ప్రజా జీవితంలో ప్రజలకు బహుముఖ సేవల్ని అందించారు. 1950 నుంచి సిపిఐ పార్టీ సభ్యునిగా కార్యకర్తగా, కళాకారుడుగా సుపరిచితుడే. అంతరంగిక సమస్యలతో పాటు సైద్ధాంతిక విభేదాలతో కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత సిపిఎం విధానాలను ముందుకు తీసుకు పోవాలని నర్రా పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. మళ్లీ 1968లో మొదలైన ఉగ్రవాద చీలికను సైతం ఎదుర్కోవడంలో నర్రా ఎంతో కృషి చేశారు. ఉగ్రవాదం వైపు వెళ్లిన కార్యకర్తల్ని మళ్లీ పార్టీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రభావంతోనే 1972లో పార్టీ ఓటమి పాలైనా నిరాశకు గురికాలేదు. 1973లో బీబీనగర్-నడికుడి రైలు మార్గం విస్తరణకు కృషి చేశారు. ఎమర్జెన్సీ తర్వాత ఎమ్మెల్యేగా 1977లో గెలుపొందిన నర్రా శాసన సభలో ప్రజల, పార్టీ వాణిని వినిపించారు. సిపిఎం శాసన సభా పక్ష నేతగా, ఉప నేతగా పలు పర్యాయాలు పనిచేశారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరుపై అనేక విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాజెక్టుల, పథకాల రూపకల్పనలో ప్రభుత్వానికి నర్రా పలు సలహాలు, సూచనలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుబడ్డారు. పార్టీ నిర్మాణంలో కృషి చేస్తునే శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సాధన కోసం అనేక పోరాటాలు చేశారు. ప్రజా ప్రతినిధిగా పార్టీ నాయకునిగా పనిచేయడంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణానికి పాటు పట్టారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా నర్రా ఎన్నికై ఎక్సైజ్ విధానానికి, కాంట్రాక్టు పద్ధతికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి గుర్తింపు తెచ్చారు. గ్రామ సేవకుల సంఘాన్ని జిల్లాలో ఏర్పాటు చేసి రాష్ట్ర ఉద్యమంగా తీర్చిదిద్దడంలో నర్రా పాత్ర ఎంతో ఉంది. చేనేత కార్మికులసమస్యలపై కూడా అనేక పోరాటాలు సాగాయి. వాటికి నర్రా నాయకత్వం వహించి సంఘాన్ని గుర్తింపులోకి తీసుకొ చ్చేందుకు కృషి చేశారు. పార్టీ జిల్లా, నకిరేకల్ కార్యాలయాల నిర్మాణా నికి కృషి చేశారు.

గొల్లసుద్దుల – పిట్టల దొర ఇలా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల ఆదరణ పొందారు. సులభతరమైన సామెతలు- పొడుపు కథలు చెప్పి ప్రజల్ని అలరింప జేసేవారు. అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొందుతూ ఏప్రిల్ 9, 2015 న మృతి చెందారు.

# మేటి గాయకులు ఏఎం రాజా

ఏ.ఎం.రాజా పేరు ఈ తరానికి అంతగా తెలియక పోవచ్చు. ఒకనాడు దక్షిణ భారత సినీ నేపథ్య గాయకుడుగా, అలనాటి కథానాయకులకు అందరికి తన మధురమైన గొంతును అందిం చారు. కేవలం పాటలతో సినిమాల విజయవంతానికి చేయూత అందించారు. హిందీలో మొట్ట మొదట ప్లేబాక్ పాడిన దక్షిణ దేశ గాయకుడైన ఘనత ఎ.ఎం. రాజాదే. బహుత్ దిన్ హుయె (1952)లో పాడారు. తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటుడు, ఏ.యం.రాజా 1950వ దశకంలో తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటులు. రాజా కంఠస్వరం ప్రత్యేకమైనది. ఎక్కడ వినబడినా గుర్తించడం కష్టం కాదు. కాని అనుకరించడం మాత్రం సులభం కాదు. రాజా గళంలో ఒక వినూత్నమయిన సౌకుమార్యం, మార్దవం, మాధు ర్యం ఉండేది. ఆ ప్రత్యేకత వల్లనే సినిమారంగంలో రాజా మెల్లమెల్ల గా పైకెదిగారు. ఆయన సంగీత దర్శకత్వంలో ప్రాధాన్యత మెలడీకే ఇచ్చే వారు. రాసిలో తక్కువైనా వాసిలో ఏమాత్రమూ తక్కువ కానివి రాజా పాటలు. ఏ. ఎం. రాజాగా సుప్రసిద్ధులైన ఏమల మన్మథరాజు రాజా 1929 సంవత్సరం జూలై 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని రామచంద్ర పురంలో మన్మథరాజు – లక్ష్మమ్మ దంపతులకు పుట్టారు. పచ్చయప్ప కళాశాల నుండి 1951లో బీ. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో చదివేటప్పుడే ఎన్నో పాటల పోటీలలో పాల్గొని బహుమతులను పొందారు. మాస్టర్ నటరాజన్ వద్ద సంగీతా భ్యాసం పొందారు. రాజా స్వంతగా రాసి స్వరపరచిన రెండు పాటలను హెచ్.ఎం.వీ రికార్డు చేశారు. ఈ పాటలు ఆకాశవాణి 1951లో తరచూ ప్రసారం చేసేది. ఆయన పాడిన మొదటి రికార్డు 'ఎంత దూర మీ పయనం'. ఈ పాటలను విన్న జెమినీ స్టూడియో అధినేత వాసన్ తాను తమిళంలో నిర్మిస్తున్న సంసారం చిత్రంలో రాజాను పాడమన్నారు. తమిళంలో సుసర్ల దక్షిణామూర్తి దర్శకత్వంలో సంసారం, సంసారం అనే పాట (తెలుగులో దీనిని ఘంటసాల పాడారు) రాజా పాడిన మొట్టమొదటి సినిమా పాట. తెలుగు లో ఆయన పాడిన మొదటి పాటలు 'ఆకలి' 'ఆదర్శం', 'సంక్రాంతి' (1952) చిత్రాలలోనివి. కానీ గాయకుడిగా గుర్తింపు పొందింది పక్కింటి అమ్మాయి (1953) సినిమాలో పాడిన పాటలతో. రాజా సరదాగా నటించి, పాడిన హాస్యరస చిత్రం పక్కింటి అమ్మాయి. చిత్రంలోని గీతాలు హాయి గొలిపే లలిత గాన మాధు ర్యానికి సంకేతాలుగా నిలిచా యి. అమర సందేశం గీతాలు కూడా రాజా శక్తిని నిరూపించాయి. శోభ, పెళ్ళి కానుక చిత్రాలకు, మరికొన్ని తమిళ చిత్రాలకు ఏ.యం.రాజా సంగీత దర్శకత్వం వహించారు. అన్ని భాషలలో పాడుతున్నా, తెలుగు తమిళ సినిమాలలోనే రాజా ఎక్కువగా పాడేవారు. ఆ సమయంలోనే ఎం. జీ. రామ చంద్రన్ నటించిన 'జెనోవా' చిత్ర నిర్మాణ సమయంలో పీ. జీ. కృష్ణవేణిని (జిక్కీగా మనకు చిరపరిచితం ఆమె గాత్రం) చూడడం తటస్థించింది. ఇద్దరూ కలిసి సినిమాలలో యుగళ గీతాలు పాడేవారు. అలా ఆ పరిచయం ప్రేమగా మారింది. ఆ ప్రేమ అలా పెరిగి పాటలలోనే కాకుండా జీవితంలో కూడా భాగస్వాము లయ్యారు. రాజా సంగీత జీవితపు ఆరంభ దశలో అతనికి ఎక్కువ ఖ్యాతిని తెచ్చినవి మూడు చిత్రాలు – ప్రేమలేఖలు (1953), అమర సందేశం, విప్ర నారాయణ (1954). విప్రనారాయణ లోని చూడుమదే చెలియా' లాంటి, పాటలు ఇప్పటికీ ఏమాత్రం వన్నె తగ్గనివే. సుశీలతో పాడిన మిస్సమ్మ (1955) చిత్రంలోని బృందావనమది అందరిది గోవిందుడు అందరి వాడేలే ఒక మరపు రాని పాట. సంగీత ప్రధానమైన 'అమర సందేశం'లో ముఖ్యంగా చెప్పుకోవలసినవి ఆయన పాడిన రెండు సోలోలు: మధురం మధురం మనోహరం, ఆనతి కావలెనా గానానికి సమయము రావలెనా ఏనాటికీ మరిచి పోలేనివే..బంగారు పాప(1954), భాగ్యరేఖ(1957) చిత్రాలలో రాజా పాడిన పాటలు కూడా తీపి గుర్తులే. నేనూ ఒక మనిషినా (మేలు కొలుపు, 1956), అందాల రాణీ వీరకంకణం, 1957), తానేమి తలంచేనో (దాంపత్యం, 1957), ప్రభూ తొలిసంజ (సిపాయి కూతురు,

1959). ఇలా 1953-57 మధ్య కాలంలో రాజా నక్షత్రంలా ఒక వెలుగు వెలిగారు. ముఖ్యంగా ఒక రెండు సంవత్సరాల పాటు (1953 – 55) ఘంటసాల కంటే రాజా గాత్రానికే నిర్మాతలు, సంగీత దర్శకులు ప్రాధాన్యతనిచ్చారు. మద్రాస్ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజాను 1959లో అత్యుత్తమ సంగీత దర్శకునిగా గౌరవించింది. రాజా గాయకుడు దర్శకుడు మాత్రమే కాదు, ఒక నటుడు కూడా. పక్కింటి అమ్మాయి (1953) చిత్రంలో రాజా నటనను అందరూ మెచ్చుకొన్నారు. ఇందులో ఒక విచిత్రమేమంటే, ఇదే పాత్రను హిందీ చిత్రంలో (పడోసన్, 1968) గాయక దర్శకుడు కిశోర్ కుమార్ వేయగా, మళ్లీ తీసిన (1976) తెలుగు చిత్రంలో ఈనాటి గాయక దర్శకుడు బాలసుబ్రహ్మణ్యం పోషించారు. ఆయన కన్యాకుమారి జిల్లాలోని ఒక గుడిలో సంగీతకచ్చేరి చేసి తిరిగి వస్తుండగా తిరునల్వేలి జిల్లాలోని వల్లియూరులో జరిగిన రైలు ప్రమాదంలో 1989, ఏప్రిల్ 9న మరణించారు.

# అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యునిస్టు నిస్వార్ధ పోరాట యోధుడు చండ్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన నిబద్దత కలిగిన మహా నేత రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చండ్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్ధులపై చండ ప్రచండత్వం ప్రదర్శించేవారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితోనైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు.

నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్ధించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన. పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులుకుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి,దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరపున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు. రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్ధి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరరావును విశేషంగా ఆకర్షించాయి. అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు.

తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు. తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు. కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు.. ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు. భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ ఉద్యమం విజయవంతం కావడంలో రాజేశ్వరరావు పాత్ర గణనీయం. ఆయన పిత్రార్జిత ఆస్తిలో తన వాటాను పూర్తిగా పార్టీకోసం వెచ్చించారు. పార్టీకి ఆయన విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయిలతో ఆరోజుల్లో వందలాది ఎకరాలను కొనగలిగి ఉండేవారనేది వాస్తవం. ఆయన ఢిల్లీ వెళ్ళినా,ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యాలయాల్లోనే బస చేయడం, తన బట్టలను తానే ఉతు క్కోవడం నిరాడంబర జీవితం తానికి ప్రబల నిదర్శనాలు. అక్టోబర్ విప్లవం 60వ వార్షికోత్సవాల సందర్భంగా భటిండాలో జరిగిన పార్టీ మహాసభలో ఆమోదించిన తీర్మానం చరిత్రాత్మకమైనది. రాజేశ్వరరావు సోవియట్ యూనియన్‌లో గోర్బాచెవ్ ప్రవేశపెట్టిన సహకార వ్యవసాయం, కాంట్రాక్ట్ సేద్య విధానాలను రాజేశ్వరరావు సమర్ధించారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత సంభవించిన పరిణామాల పట్ల ఆయన చివరి రోజుల్లో ఎంతో కలత చెందారు. ప్రపంచంలో ఎక్కడ ప్రగతి శీల పోరాటాలు జరిగినా వాటికి ఆయన మద్దతు ప్రకటించేవారు.

ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనేక సమస్యలపై ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, సిపిఎం వ్యతిరేక ధోరణి వల్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆవేదన చెందేవారు.

ఆయన ఎన్నో పురస్కారాలను పొందినా,1994 లో పొందిన సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం అత్యంత ప్రతిష్ఠాకరమైనది. సుదీర్ఘకాలం పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన రాజేశ్వరరావు 80 వ ఏట 1994 ఏప్రిల్ 9వ తేదీన హైదరాబాద్‌లో కన్నుమూశారు.

## పాఠశాలలు ప్రారంభమై 9 నెలలు గడిచిన స్కూల్ వర్కర్ల కు నేటికీ ఒక రూపాయి ఇవ్వని ప్రభుత్వం.

### బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 8.ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ వర్కర్లకు 9 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు ఉన్నాయని వాటిని వెంటనే ఇవ్వాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ పేరుతో విద్యా సంవత్సర ప్రారంభంలో కమిటీ తీర్మానం ప్రకారం స్కూల్ స్వీపర్లను నియమించుకుందని అప్పటినుండి ఈరోజు వరకు 9 నెలలు గడిచి వేసవి సెలవులు వచ్చే సరికి కూడా ఒక్క పైసా రాలేదని విద్యార్థుల సంఖ్య కనుగుణంగా జీరో నుండి 30 మంది విద్యార్థుల సంఖ్య ఉంటే 3 వేలు, 30 నుండి 60 మంది ఉంటే 6 వేలు,60 కి పైగా ఉంటే 12 వేల వేతనాలు వేతనాలు ఇస్తామని చెప్పి నియామకం చేసుకుని ఇప్పుడు ఎంతమంది విద్యార్థులు ఉన్న 3000 రూపాయలు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది నెలల నుండి జీతాలు లేకుండా పనిచేస్తే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని అన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి జీవో ప్రకారం పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ వర్కర్లు గొర్రె విజయ, రమాదేవి లక్ష్మి, ఖతాజీ మౌనిక, విజయ, సుజాత, పూజిత, బేతం రేణుక, బేబీ ,ఎల్లమ్మ, కనకమ్మ, జయలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అణగదొక్కుతున్న బీజేపీ.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రావణ్ కుమార్ రెడ్డి



మధిర ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో మంగళవారం రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిదులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మధిర నియోజగవర్గం ఇంచార్జ్ శ్రావణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్థిరత్వానికి పునాది కాగా బీజేపీ ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ పాలన కొనసాగుతోందని, రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం పై దేశం వ్యాప్తంగా ప్రజలు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ముందడుగు వేస్తోందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేసారు.గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీని పై దేశ ప్రజలు ఒకటిగా నిలబడి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ,బీజేపీ ప్రభుత్వం పై ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, జిల్లా ఓబీసీసెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బలా సౌజన్య , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమటి నవీన్ రెడ్డి మధిర మండల పట్టణం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిగా నేడు సత్య యాదవ్ ప్రమాణ స్వీకారం

### యువకుల్లో పెరుగుతున్న నూతనోత్సాహం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా కొండా సత్య యాదవ్ నేడు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాలులో బుధవారం ఉదయం 11: 30 గంటలకు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ,రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీ, నియోజకవర్గ రతంగ్ పాండ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ లతోపాటు బిజెపి సీనియర్ నాయకులు, జిల్లాలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

యువకుల్లో పెరుగుతున్న నూతనోత్సాహంనారాయణపేట జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా సత్య యాదవ్ పేరును అధిష్టానం ప్రకటించిన నాటి నుండి యువకుల్లో నూతన ఉత్సాహం తోపాటు జోష్ లో ఉన్నారు. కాగా రెండు రోజుల ముందు నుండి జిల్లా కేంద్రంలో మెయిన్ చౌరస్తా, పాత బస్టాండ్ ,సత్యనారాయణ చౌరస్తాలతో పాటు పలు ప్రాంతాలలో బిజెపి జండాలను ఫ్లెక్సీలను యువకులు ఏర్పాటు

## ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి) ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన భానోతు మౌనిక కిషన్ నాయక్ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భోజనం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అద్దె ఇంట్లో నివసిస్తూ ఆటో, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. సన్నబియ్యం లబ్దిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మౌనిక. కిషన్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం కిషన్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే చే అయ్యప్ప సేవా సమితి చలివేంద్రం ప్రారంభం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి) సామజిక సేవాతోనే మానవ జన్మకు సార్థకతఅని గత 17సంవత్సరాలనుండి కాకర్ల భీమయ్య స్వచ్చందంగా వేసవి కాలం లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహర్తిని తీర్చడంపట్ల భీమయ్యను అభినందిస్తు ఆయన ను ఆదర్శం తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.మంగళవారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, కాకర్ల సురేష్ కుమార్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో పాత బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతు చిన్న ఉద్యోగిగా పనిచేస్తు పెద్ద మనసుతో ఆయన సంపాదనతో కొంత సమాజ సేవకు కేటాయించి ప్రజలలో మమేక మవ్వడం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, మార్కెట్ చేర్మెన్ సదాశివరెడ్డి, మాజీ మార్కెట్ చేర్మెన్ బండి వేణుగోపాల్, జి సుధాకర్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, ఆర్టిఏ డైరెక్టర్ పోషల్ రాజు, అలెనుర్ వినోద్,

సతీష్ గౌడ్, గందె సుమిత్ , అయ్యప్ప భక్తులు అప్పి, జంగిటి వెంకటేష్ ,కృష్ణ, నవీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితం జీవించడానికే

- ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత
- ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు
- సుప్రీం కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ
- డాక్టర్ అశోక్ పరికిపండ్ల



హనుమకొండ, ఏప్రిల్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు న్యూఢిల్లీ,మ్యాక్స్ ముల్లర్ మార్గ్ లోని దేశ్ ముక్ ఆడిటోరియంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక వేత్త, రూరల్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ అధినేత మదన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో లీలీగల్లీ వీర్‌లి ఫేమ్ వీర్ రెడ్డి తో కలిసి పాల్గొని ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ గోపాల గౌడ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. లీలీగల్లీ వీర్‌లి చిత్ర కథానాయకుడు వీర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అశోక్ పరికిపండ్ల రెండు తెలుగు రాష్ట్రాలలో గత 25 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది ప్రకాష్ సింగ్, లీగల్లీ వీర్ చిత్ర హీరోయిన్ లికిత గోయల్ ,ఢిల్లీ యూనివర్సిటీ ఆచార్యులు వసంత్ మిత్ర, డాక్టర్ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం



రంగారెడ్డి జిల్లా ఏప్రిల్08వుదయం ప్రతినిధి): ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ను నూతనంగా ప్రారంభంచడం జరిగందని ఈ పథకం క్రింద అన్ని కార్పొరేషన్ లకు సంబంధంచిన మార్గదర్శకాలనుతెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిఆన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకంసంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కిందదరఖాస్తు చేసేందుకు రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటేసరిపోతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లాకలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకుపొడగించడం జరిగిందని, అన్ని మున్సిపాలిటీ, ఎంపిడిఓ కార్యాలయములలో ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనీ కలెక్టర్ తెలిపారు. మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. PD DRDA, ED SC కార్పొరేషన్ అధికారులు నోడల్అధికారులుగా ఉన్నారని, బ్యాంక్ మేనేజర్లు ఈ కార్యక్రమం పై ఒరియంటేషన్కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని,ఎల్.ఆర్.ఎస్.ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

భువనగిరి, ఏప్రిల్08వుదయం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పరిశీలించారు. త్వతరిగతిన పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో చేసిన కాంట్రాక్టర్ ను ఫోన్ లో సంప్రదించి మిగతా పనులకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని పనులు పూర్తి చేయాలని తెలిపారు.

## పార్టీ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండ

దేవరకొండ, ఏప్రిల్08వుదయం ప్రతినిధి): ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ 27న ప్రతి పల్లె, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లోక్య నాయక్, జనార్దన్ రావు, రాజేష్, శంకర్ నాయక్, రవీందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్‌లో కిక్కిరిసిపోయిన ఎడ్ల బజార్

నారాయణఖేడ్, ఏప్రిల్08వుదయం ప్రతినిధి ):నారాయణఖేడ్ లో మంగళవారం మార్కెట్ కావడంతో మేకల, ఎడ్ల బజార్ జనంతో కిక్కిరిసింది. చుట్టు పక్కల గ్రామాల నుంచి మేకలను, గేదెలను అమ్మడానికి ప్రజలు భారీగా తరలి వచ్చారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వ్యాపారులు వాటిని కొనేందుకు ఆసక్తి కనబరిచారు. ప్రతి మంగళవారం పెద్ద ఎత్తున మార్కెట్ కొనసాగుతుండటంతో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు క్రయవిక్రయాలు జరుపుతున్నారు.

## అర్హులైన అందరికీ "ఇందిరమ్మ ఇండ్లు".. ఎమ్మెల్యే మందుల సామేల్

### ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన ఎమ్మెల్యే



తుంగతుర్తి/ శాలిగౌరారం,ఏప్రిల్ 8, (వుదయం ప్రతినిధి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామి మంగళవారం రోజు నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని గురజాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పండిన ప్రతి గింజల్లో రైతుల చెమట చుక్కలు ఉంటాయని గుర్తు చేశారు.దళారుల చేతులో రైతులు మోసపోవద్దని సూచించారు. అనంతరం తుడిమిడి, చిత్తలూరు గ్రామాలలో ఐకెపి సెంటర్ల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తుడిమిడి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి యాదగిరి ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి , ఇంచార్జి ఎంపీఓ సుధాకర్, ఏపిఎం రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్ర చైతన్య,గూని వెంకటయ్య, భూపతి వెంకన్న, వేముల గోపీనాథ్, ధనుంజయ్,

వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట్ పట్టణంలో క్రైస్తవుల శాంతి ర్యాలీ

ఆందోల్, ఏప్రిల్08వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జోగిపేట్ పట్నన అందోల్ నియోజకవర్గంలో మంగళవారం ఉదయం ఆయా చుట్టుపక్కల గ్రామాల నుండి ఇట్టి ప్రవీణ్ పగడాల పాస్టర్ మరణం సంఘటనను బట్టి శాంతి ర్యాలీ కోసమై క్రైస్తవులు దళితులు పెద్ద ఎత్తున తరలివచ్చి వీ వాంట్ జస్టిస్ ఫర్ ప్రవీణ్ పగడాల అంటూ నినాదాలతో మరియు క్రైస్తవ పాటలతో కొనసాగారు. ఇట్టి ర్యాలీలో క్రైస్తవ పాస్టర్లు మహిళలు యువత ఆయా సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ



మరికల్ మండల ఏప్రిల్08వుదయం ప్రతినిధి): పరిధిలోని తీలేరు గ్రామంలో మంగళవారం రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి పేట డిసిసి జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు రాష్టంలో ప్రతి ఒక్క రేషన్ షాపులో లబ్ధిదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందని పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసి కనీసం రేషన్ బియ్యం సరిగా పంపిణీ చేయలేదని ఆయన అన్నారు మాజీ సర్పంచ్ రేవంతమ్మ డీలర్ రవికుమార్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి తో పాటు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ

నకిరేకల్, ఏప్రిల్08వుదయం ప్రతినిధి): బీఆర్ఎస్ తలపెడుతున్న రజతోత్సవాలను విజయవంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ నేపథ్యంలో మంగళవారం రామన్నపేట మండల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ చేపడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త ఇందులో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.

## భారతీయ జనతాపార్టీ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచెయ్యాలి: రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గగులోతు నాగేశ్వరరావు



మధిర ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించాలని మంగళవారం పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరావు పాల్గొన్నారు. కార్యకర్తలకు ప్రతి బూత్ స్థాయి లో కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,జిల్లా మన్కి బాద్ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణకర్, పాపట్ల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ,మహిళా మోర్చా నాయకురాలు బెల్లకొండ లలిత యువమోర్చ నాయకులు రవీంద్ర,మాధవ సాయి,ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# రొంపిమళ్ల ప్రైమరీ స్కూల్ కి బెంచ్ లు వితరణ



మధిర ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) రొంపిమళ్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నాడు గొల్లమందల శ్రీనివాసరావు ప్రోత్సాహంతో పది స్కూల్ బెంచీలు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రభాకర్ స్కూల్ బెంచీలు ప్రారంభించినారు. స్కూల్ బెంచీలు దానం చేసిన కారుమంచి చెంచులు, అనసూర్య, గొల్లమందల నాగరాజు, కుమార్ విజయ,గొల్ల మందల సురేషు, గోపాలరావు, రామారావు, బాబురావులను అభినందించినారు. అన్నింటికంటే విలువైనది విద్య అని పిల్లలను మంచిగా చదివించి తే ఉన్నతమైన స్థాయికి వెళ్తారని తల్లిదండ్రులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి సిరిపురం హెచ్ఎం మురళీకృష్ణ, రొంపిమాళ్ళ హెచ్ఎం పిల్లి నరసింహారావు , టీచర్ శాంతి బాబు, గ్రామ పెద్దలు తలపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తలపు రెడ్డి నారాయణ రెడ్డి, అన్నం కృష్ణారెడ్డి, కారుమంచించెలు, గొల్లమందల రామారావు గారు షేక్ సైదులు, అల్లాడి లక్ష్మణ్ ములుగు వెంకటాచారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు మహదేవపూర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి)
నేడు మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహాదేవపూర్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన మంగళవారం వేర్వేరు ప్రకటనలలో పేర్కొన్నారు చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లో భాగంగా ఎర్రచెరువు నుండి వెళ్లే మెయిన్, డిస్ట్రిబ్యూటరీ మరియు మైనర్ కెనాల్స్ కింద భూమి కోల్పోతున్న మహాదేవపూర్ మరియు కొత్తపేట రెవిన్యూ గ్రామాలకు చెందిన రైతుల వివరాలను తెలియజేయుట జరుగుతుంది అని దానిలో భాగంగా నేడు ఉదయం 11:00 గంటలకు మహాదేవపూర్ గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు ప్రజలు ఈ గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# కార్మికులని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



మరికల్ మండల ఏప్రిల్08వుదయం ప్రతినిధి): కేంద్రంలోని మంగళవారం సి ఐ టి య ఉపాధ్యక్షులు వెంకటేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు వెంటనే ఆదుకోవాలని సరియైన వేతనాలు చెల్లించాలని లేదంటే ప్రభుత్వం సరైన మూల్యం చెల్లిస్తుందని ఆయన అన్నారు 1986లో ఆనాటి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమం చట్టాన్ని తీసుకొచ్చిందని జిల్లాలో 32 రకాల పనులు చేసే కార్మికులు ఉన్నారని గుర్తు చేశారు ఏప్రిల్ 21 22 తేదీలలో రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్లో నిర్వహిస్తారని కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కార్మిక మండల అధ్యక్షుడు సూరి రెడ్డి గోపి కురుమన్న రాజు బాలరాజు పి లక్ష్మన్న పుణ్యకోటి రాములు ఆంజనేయులు నరసింహ కృష్ణ శ్రీను కనుకప్ప నాగేష్ తో పాటి కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యార్థులను చేర్పించి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మహాదేవపూర్ ఎంఈఓ బాల్నె ప్రకాష్ బాబు అన్నారు మంగళవారం మహాదేవపూర్ జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమలో ఎంఈఓ బాల్నే ప్రకాష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ 2025 -26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో నూతన విద్యార్థులను చేర్చుకొని నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇందుకోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను చేర్చుకోవాలన్నారు ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులను మా పాఠశాలలో చేర్పిస్తే నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మాదే అని అన్నారు. మాపై నమ్మకంతో తల్లిదండ్రులు మహాదేవపూర్ జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో అడ్మిషన్స్ చేపించి మాపై బాధ్యత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మడక మధు, తిరుపతి రెడ్డి తోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టాలి

### ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి



వెల్దండ ఏప్రిల్ 8 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి ఆదేశించారు మంగళవారం మండల పరిధిలోని మోడల్ విలేజ్ అయిన చెరుకూరు గ్రామంలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు ప్రభుత్వం విడు తల వారీగా నిధులు మంజూరు చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే జారె





ఏప్రిల్ 8 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం
గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ అనే ఉద్యమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారుఈ ఉద్యమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు
ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారుజై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు మన రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని ఈ సందర్భంగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలను విడుదల చేశారు...
ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారం గోవింద రెడ్డి , తాండ్ర ప్రభాకర్ రావు, వనమా గాంధీ , మద్దిశెట్టి సత్యప్రసాద్ , తుమ్మా రాంబాబు , జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ మండల కోఆర్డినేటర్ లు వీరాపురం రామలక్ష్మణ్ రావు , నాగాసీతారాములు , సురేష్ నాయక్ , మంగీలాల్ నాయక్ , పసుపులేటి వీరబాబు , మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు

## ఉరుకొండ పేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను పలు సూచనలుసూచించారు ఎంపీడీఓ



ఊర్కొండ ఏప్రిల్08వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం , ఈరోజు ఊర్కొండపేట గ్రామ పరిధిలో ఉపాధిహామీ పథకం క్రింద ఫార్మేషన్ రోడ్డు పనిని సందర్శించి కూలీలతో మాట్లాడి పని ప్రదేశంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, కనీస అవసరాలైన త్రాగునీరు, నీడ కొరకు టెంట్, మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయుటకు సూచించడం జరిగింది. కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ. 300/- లు కూలీ వస్తుందని, ఉదయాన్నే పనికి వచ్చుటకు, ఎండలో తిరగకుండా వుండాలని, ఎండలు ఎక్కువగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయనైనది. ఈ సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహ, ఏపీవో, శ్రీమతి కళమ్మ, ఎఫ్ ఎ పాల్గొన్నారు.
తదుపరి ఇందురమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్ట్ గ్రామమైన నర్సంపల్లి గ్రామాన్ని సందర్శించి ఇండ్లు మంజూరు అయినా ఈరోజు వరకు కూడా పని ప్రారంభించని వారిని త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుటకు సూచనలు చేయడం జరిగింది.

# ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్.**



జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) మంగళవారం జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదన కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి తనిఖీ చేశారు ఈవీఎం ల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి సందర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు అదనపు కలెక్టర్ బిఎస్ లత తహసిల్దార్ రాంమోహన్ ఎలక్షన్ సూపరెండెంట్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్డబ్ల్యూఎస్ మండలాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఏప్రిల్08వుదయం ప్రతినిధి): గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ మండలాల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్షా సమావేశం నిర్వహించి వేసవికాలం దృష్ట్యా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి మంచినీళ్లకు అసౌకర్యం కలగకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకొని రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు అదేవిధంగా ఇంకా ఎక్కడైనా బోర్లు మోటార్లు అవసరమైనచో ప్రతిపాదనలు అందించాల్సిందిగా అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డిఈ సలీం , ఏఈలు సాయికృష్ణ , వరప్రసాద్ ,సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

# 2024 - 25 యాసంగి సీజన్ లో ధాన్యం సేకరణ

**పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్న జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ**



గద్వాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి)మంగళవారం ఐడిఓసీ తమ ఛాంబర్ నందు రబీ యాక్షన్ ప్లాన్ పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను ఏప్రిల్ మూడో వారంలో ప్రారంభించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని, అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులు, పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంలో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావుగా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పరిపాలన పై అవగాహన కార్యక్రమం



అలంపూర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి)అయిజ మండలం లోని వేణిసోంపూర్ గ్రామంలో విద్యార్థులు గ్రామ పంచాయతీ కార్యాలయంను మంగళవారం సందర్శించారు. స్థానిక పరిపాలనపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అయిజ మండలంలోని వేణిసోంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ సందర్శనను నిర్వహించారు. విద్యార్థులు పంచాయతీరాజ్ వ్యవస్థపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, బాధ్యత గల పౌరులుగా ఎదగాలని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న మోడల్ గ్రామపంచాయతీ క్లస్టర్ ప్రాజెక్టు జిల్లా సమన్వయకర్త పవన్ కుమార్ పేర్కొన్నారు. ప్రాజెక్టులో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్మాణం, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, లైన్ శాఖల బాధ్యతలు, విధుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో ప్రశ్నోత్తర సెషన్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. గ్రామంలోని కీలక అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, పంచాయతీకి సంబంధించిన పత్రాలు, రికార్డుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయుడు నగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం...

***ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్***
***జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్***



జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో ఐకెపి రబి యాసంగి వారి ధాన్యం కొనుగోలు సెంటర్ ను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించారు మంగళవారం జగిత్యాల రూరల్ మండల గ్రామంలోని రబి యాసంగి వారి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ లు ప్రారంభించారు అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ రబి యాసంగి కొనుగోలు సెంటర్లో వడగండ్ల వర్షాలు పడే అవకాశాలు ఉంటాయని తాల్పిన్ పత్తర్ లు మంచినీరు రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆరబోషిన వరి ధాన్యం మాచర్ వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ రబీ సీజన్లో వడగళ్ళ వానలు కురిసే అవకాశాలు ఉంటాయని ముందు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలని ధాన్యం శుభ్రంగా మాచర్ వచ్చే విధంగా తప్ప తాలు లేకుండా తీసుకురావాలని రైతులకు సూచించారు అలాగే వచ్చిన ధాన్యాన్ని వెనివెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు రైతులకు మంచినీరు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా ఆరబోసిన వరి ధాన్యమును సెంటర్లోకి అధికారులకు ఎప్పటికప్పుడు మ్యాచర్ చెక్ చేస్తూ త్వరితగాలు ఎత్తిన కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జహీరాబాద్, ఏప్రిల్08వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం నాగల్ గిద్ద మండల ఇరాక్ పల్లి గ్రామానికి చెందిన రాము జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి న్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శంకర్ ముదిరాజ్ అశోక్ రావు పార్టీ జగదీశ్వర్ రెడ్డి సంగమేశ్వర్ నరేష్ చారి లోకేష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వాలు నమోదు



ఏప్రిల్ 8 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో దమ్మపేట గ్రామంలో వాసవి క్లబ్ లో మంగళవారం జరిగిన సమావేశంలో లక్కకుల ప్రశాంత్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల ఆడహాక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రియాశీల సభ్యత్వాల నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకరరెడ్డి,మరియు అశ్వారావుపేట నియోజకవర్గం కన్వీనర్ గొట్టిపుల్ల దుర్గ శ్రీనివాసరావు, దమ్మపేట సీనియర్ నాయకులు పసుమర్తి పుల్లారావు,ఉడతనేని విశ్వేశ్వరరావు,దొడ్డా సతీష్,బజ్జూరి శ్రీనివాస్,రూప నాగరాజు పల్లపు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లింగాల అభ్యుదయ్ పుట్టినరోజు వేడుకలు



మధిర,ఏప్రిల్08(వుదయం ప్రతినిధి)మాజీ ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు తనయుడు లింగాల అభ్యుదయ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మధిర పట్టణంలోని ఆదరణ ఫౌండేషన్ మానసిక వికలాంగుల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి,కౌన్సిలర్ అప్పారావు, ఆళ్ల నాగబాబు, ఇక్బాల్, వేల్పుల శివ,చంపసాల కొండ షేక్ జాన్ సైదా షేక్ మౌలాలి అబ్దుల్ కురేసి,నాగులవంచ రామారావు, చిదిరాల రాంబాబు,లంక మల్ల నాగేశ్వరరావు, కోట కోటి,పల్లెపాటి కోటేశ్వరరావు, సీతారాములు, తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ మోతిలాల్

**తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు**



లక్షెట్టిపేట, 08 (వుదయం ప్రతినిధి): పట్టణంలో ని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ మోతిలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం చలివేంద్రం దాత చింతల శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ కోర్సులో 6గోల్డ్ మెడల్స్ ను అందుకున్న పరకాల విద్యార్థిని..




పరకాల, ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): ఎంబిబిఎస్ కోర్సులో 6 మెడల్స్ సాధించి పరకాల విద్యార్థి ప్రతిభ చూపింది. పరకాలకు చెందిన ఆరెపల్లి పావన సుధ నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ను ఇటీవల పూర్తి చేసింది. కాగా ఎంబిబిఎస్ కోర్సులో ఐదు సబ్జెక్టులలో డిస్టింక్షన్ సాధించిన పావనసుధ ఇటీవల నిర్వహించిన డిగ్రీ ప్రధానంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ ప్రసాద్, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా చేతుల మీదుగా మెడలను అందుకుంది. కాగా 6మెడళ్లను అందుకున్న పావన సుధను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా పావనసుధ మాట్లాడుతూ ఎమ్మెస్ జనరల్ సర్జన్ పూర్తి చేసి జీవితంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు పేరు తెస్తూ నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# అగ్ని అహుతికి మొక్క జొన్న పంట దగ్ధం

**రెండు ఎకరాల మొక్క జొన్న పంట బూడిద పాలు**





కొత్తగూడ ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి ): అగ్ని అహుతికి మొక్కజొన్న పంట దగ్ధంమైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...కొత్తగూడ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన బొల్లు రవి యాసంగి ఆరు ఎకరాల మొక్కజొన్న పంట సాగు చేశాడు.దీనిలో గల 2 ఎకరాల మొక్క జొన్న పంట సెను మంగళవారం అగ్ని ప్రమాదంతో చేతి కాడికి వచ్చిన మొక్కజొన్న పంట మొత్తం కాలి బూడిద అయిపోయింది. పంట సెను కూ నిప్పంటూ కొని కాలుతుండటంతో గ్రహించిన స్థానిక గ్రామ ప్రజలు ఆయా పంట చేను దగ్గరికి వెళ్లి ఎగిసిపడుతున్న మంటలను గ్రామస్తులంతా ఆర్పడం జరిగింది. మొక్క జొన్న పంట కళ్ల ముందే కాలి బూడిద కావడంతో ఆ రైతు తీవ్రంగా నష్ట పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనతో రైతు తీవ్రంగా నష్ట పోయాడు.

ఈ మేరకు ప్రభుత్వం ఆదుకొని నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కుటుంబ సభ్యులు కోరారు.

# రాష్ట్ర ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారు.

**రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే కేంద్ర ప్రభుత్వ%శీ% అండగా ఉండవలసిందే.**
**కేంద్ర ప్రభుత్వం 5 కిలోల బియ్యం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కిలో నూకలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం.**
**ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఎక్కడ పోయాయి.**
**స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే ఓడిపోతామని భయంతో ఎన్నికలను వాయిదా వేస్తున్న ప్రభుత్వం.**
**ఘనంగా కొనసాగుతున్న బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**
**మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్.**





ఖానాపురం ఏప్రిల్ 8 వుదయం ప్రతినిధి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు రైతులు కాంగ్రెస్ పార్టీ, భిఆర్ఎస్ పార్టీ వోనపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోయామని ప్రజలు రైతులు గ్రహించి మరల జీవితంలో తప్పు చేయకుండా ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడే రాష్ట్రాలను దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి పల్లె నుండి పట్నం వరకు అభివృద్ధి చేసుకోవాలని ప్రజలు రైతులు ఎదురుచూస్తున్నారని మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారామ%శీ%నాయక్ ప్రజలకు రైతులకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాదారపు అశోక్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారామ%శీ%నాయక్ పాల్గొని అనంతరం మంగళ వారిపేట గ్రామంలోని భారతీయ జనతా పార్టీ 46వ ఆర్భవ దినోత్సవ సందర్భంగా జెండాను మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర జెండాను ఆవిష్కరించి అనంతపురం మాట్లాడుతూ 58 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఈ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి పనులు ఏంటని ఆయన కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వము ప్రతినెల ఉచితంగా తెల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతినెల ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేస్తుంటే కేంద్ర ప్రభుత్వము కిలో నూకల కలిపి ఆరు కిలోల బియ్యాన్ని మేమే ఇస్తానని గొప్పలు చెప్పుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికీ సిగ్గుచేటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే ఐదు కిలోల బియ్యం ఎవరిస్తున్నారు, కిలో బియ్యం ఎవరు ఇస్తున్నారని బహిరంగ రాష్ట్ర ప్రజలకు చెప్పాలని మాజీ ఎంపీ రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఎన్ని అమలు చేస్తున్నారో గుండె చేసుకొని చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేస్తే, కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందుతుందని ఇతువు పలికారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు రాష్ట్రం ఎంతో ఆదోగతి పాలైందని ఎప్పుడు ఎలక్షన్స్ ఎప్పుడు వస్తే వెంటనే బిజెపిని గెలిపించాలని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని తెలుపుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంత తొందరలోనే అభాష్ పాలైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే సత్తా లేని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉ ండడం సిగ్గుచేటు అన్నారు. అలాగే భిఆర్ఎస్ పార్టీ రజితోత్సవాలను నిర్వహించాలని తహతలాడుతూ ప్రగల్ బాలు పలుకుతున్న భిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఏం చేసిందని ఏగ్దేవ చేశారు. వరంగల్ జిల్లాకు ఎయిర్పోర్టుగాని, కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ, రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర దేనిని ఉమ్మడి జిల్లా ప్రజలకు తెలిపారు. అలాగే బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి బిజెపి పార్టీని గెలిపించడం కోసం ప్రజలందరూ బిజెపి పార్టీలో చేరి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలి రాష్ట్ర ప్రజలకు రైతులకు మహిళలకు మాజీ ఎంపీ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్లి మధు,దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల హేమంత్,

నాయకులు మురహరి విజయ్, కోరిటాల శ్రీనివాస్, సామ మల్లారెడ్డి, అనబతుల విజయ్, కాలకోటి సహదేవ్, కొయ్యేడి శ్యామ్, గొంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఆదర్శనీయ పథకం సన్న బియ్యం పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి) దేశంలోనే ఆదర్శనీయ పథకం సన్న బియ్యం పంపిణీ పథకం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారం గ్రామం తాజామాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పర్శవేణి, నగేష్ యాదవ్ అన్నారు మంగళవారం మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో రేషన్ షాప్ లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో నాయకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా కాంగ్రెస్ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మంచినీళ్ల దుర్గయ్య మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పర్శవేణి, నగేష్ యాదవ్,లు మాట్లాడుతూ దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని అన్నారు సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు తెలిపారు ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు.గ్రామంలో సన్నబియ్యం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు మన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అందుతున్నాయి అని అన్నారు పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నరు.. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ అన్నారం సర్పంచ్ వేమూనూరి శేఖర్ రెడ్డి, రమాదేవి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ దునే సమ్మయ్య చిన్నమల్లు, తిరుపతి రెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు గ్రామస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీఎస్పీ మండల కమిటీ నియామకం



లక్షెట్టిపేట, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ )లక్షెట్టిపేట మండల కమిటీ ని మంగళవారం స్థానిక గురునానక్ గార్డెన్స్ లో జోనల్ కో -ఆర్డినేటర్ కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా జోనల్ కో-ఆర్డినేటర్ కాదాసి రవీందర్ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ను, బహుజన సమాజపు హక్కులను కాపాడేది కేవలం బీఎస్పీ పార్టీ మాత్రమేనని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, అగ్రవర్ణాల పేదల సంక్షేమానికి కృషి చేసేదే బీఎస్పీ అని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికే కమిటీ లు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా పని చేయడమే బీఎస్పీ లక్ష్యమన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులుగా బెక్కం సృజన్, ప్రధాన కార్యదర్శి గా దీటి శరత్ కుమార్, ట్రెజరర్ గా బోనగిరి మహేష్,జాయింట్ సెక్రటరీ గా చిప్పకూర్తి సంతోష్, సభ్యులు చొప్పదండి ప్రశాంత్, మెడపట్ల శ్రీ వరుణ్, బిరుదుల రవి,అద్దూరి రాజశేఖర్, బంటి, సంజయ్, శేఖర్,కొల్లూరి ప్రశాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం వాసికి డాక్టరేట్



కోదాడ ఏప్రిల్ 8 (వుదయం) కోదాడ పట్టణం (లక్ష్మీ పురం) కి చెందిన కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణి కి ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితశాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. సర్టెన్ ఫిక్స్ అండ్ కపుల్డ్ ఫిక్స్ పాయింట్ థీరమ్స్ ఇన్ వేరియస్ టైప్స్ ఆఫ్ మెట్రిక్ స్పేసెస్ విత్ అప్లికేషన్స్ అంశంపై ప్రొఫెసర్ వి. నాగరాజు పర్యవేక్షణలో థీసిస్ సమర్పించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. డాక్టర్ కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణి ప్రస్తుతం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించడం పట్ల కోదాడ పట్టానికి కి చెందిన పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు.

# పద్మశాలి సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**-జిల్లా ప్రచార కార్యదర్శిగా బాసని బాలకృష్ణ ఎన్నిక**



శాయంపేట 08 (వుదయం ప్రతినిధి)శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో అఖిలభారత పద్మశాలి సంఘ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండ ల అధ్యక్షుడిగా వంగర సాంబ య్య,,ప్రధాన కార్యదర్శిగా సామల ధనుంజయ్ (విజయ్) జిల్లా ప్రచార కార్యదర్శిగా బాసని బాలకృష్ణ, మండల యూత్ అధ్యక్షునిగా బాసని సాయి తేజ, గ్రామ యూత్ అధ్యక్షుడుగా గొట్టు ముక్కుల సుమన్ , మండల అధ్యక్షురాలుగా బాసని శాంత, గ్రామ అధ్యక్షురాలుగా దాసరి కల్పన, గ్రామ ప్రధాన కార్యద ర్శిగా బాసని రాణిని ఎన్ను కొని,రాష్ట్ర ,జిల్లా నాయకుల ఆధ్వర్యంలో అఖిలభారత పద్మశాలి సంఘ నియామక పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ ప్రాంతా హనుమ కొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొచ్చు ఆనందం,రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్ జిల్లా మీడియా కోఆర్డినేటర్పులికంటి రాజేందర్ఉపాధ్యక్షులు వెంగళ వేణు గోపాల్, మండల అన్ని గ్రామాల పద్మశాలిలు అందరూ పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందజేయాలి



జన్నారం, ఏప్రిల్ 8(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం తప్పకుండా అందజేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ కోరారు.మంగళవారం జన్నారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-2 లో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గర్భిణీ మహిళలు మొదటి నెల నుండి రాబోయే వెయ్యి రోజుల ప్రాముఖ్య ప్రాముఖ్యత గురించి వివరించారు.అంగన్వాడి టీచర్లు విధులను సక్రమంగా నిర్వహించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

**నియోజవర్గ ఆర్ డబ్ల్యూ స్, మున్సిపల్, ఎంపీడీఓ అధికారులతో సమీక్షా సమావేశం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**



నర్సంపేట ఏప్రిల్07వుదయం (ప్రతినిధి): నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోకవర్గంలోని ఆర్ డబ్ల్యు ఎస్, మున్సిపల్, ఎంపీడీ ఓ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, హరీశ్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ డీఈలు దేవేందర్ రెడ్డి, అజహర్, పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్, అన్ని మండలాల, ఎంపీడీవోలు, ఏఈలు పాల్గొన్నారు.

# శునకం ను కాపాడిన అగ్నిమాపక అధికారులు



జన్నారం, ఏప్రిల్ 8(వుదయం విలేకరి) పొనకల్ పట్టణంలోని గాంధీనగర్ లో బావిలో పడ్డ కుక్కను అగ్నిమాపక అధికారులు, సిబ్బంది కాపాడారు. మంగళవారం ఉదయం ఆ వీధిలోని నగూరు భాగ్యలక్ష్మి ఇంటి ఆవరణలో ఉన్న బావిలో కుక్క ప్రమాదవశాత్తు పడిపోయింది. దీంతో ఇంటి యజమానులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. జన్నారం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకొని తాళ్ల సాయంతో బావిలోపడ్డ కుక్కను బయటికి తీశారు. దీంతో ఆ ఇంటి యజమానులు స్థానిక ప్రజలు ఫైర్ శాఖ అధికారిని సిబ్బందిని అభినందించారు.

# గాలి దుమారంతో నష్టపోయిన పంటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



ఖానాపురం ఏప్రిల్ 8 వుదయం ప్రతినిధి. సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారానికి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలోని మొక్కజొన్న పంటలు,మామిడి తోటలోని మామిడికాయ రాలిపోయి, పంట పొలాలు తలుగా మారడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్, ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలి దుమారంతో నష్టపోయిన వరి పంట పొలాలను మొక్కజొన్న పంటలను మామిడి తోటల రైతులను ప్రభుత్వము ఆదుకోవాలని ప్రభుత్వాన్ని గాలి దుమారంతో నష్టపోయిన రైతుల తరఫున వారు కోరారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ మోతిలాల్

**తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు**




లక్షెట్టిపేట, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): పట్టణంలో ని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ మోతిలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...

వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం చలివేంద్రం దాత చింతల శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ నల్లెల అనిల్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..



పరకాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపల్ సీతారాంపురం పరిధిలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్ తండ్రిగారైన నల్లెల్ల ఐలయ్య మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ సోదా రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, వార్డు అధ్యక్షులు లడే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చేయుత ఫింఛన్ల లో పెండింగ్ కేసులను పరిశీలిస్తూ మరణించి కేసులను అప్ డేట్ చేసి స్పౌజ్ కు ఫింఛను అందించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరురాధికాగుప్తా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.**



మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్08వుదయం (ప్రతినిధి): మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా హాజరై ఫింఛన్లు, అంగన్ వాడీ సెంటర్లు, ఇందిరమ్మ ఇళ్లు అంశాల పై మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మండలాల వారీగా గత కొన్ని నెలలుగా పంపిణీ కాకుండా బ్యాంకులలో, పోస్టాఫీసులలో పెండింగ్ లో ఉన్న చేయుత ఫించన్లను పరిశీలించి అప్ డేట్ చేయాలని ఆదేశించారు. ఫింఛను దారుని ఖాతాలోకి జమ కాకుండా పెండింగ్ లో ఉండడానికి కారణలైన మరణ /వలస/ఆధార్ అప్ డేట్ కేసులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్నీ మండలాలలో ఎక్కువగా పెండింగ లో ఉన్న కేసుల పై మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి క్లియర్ చేయాలన్నారు. సిఎంఓ కార్యాలయం నుండి వచ్చిన అప్లికేషన్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్లు తమ తమ పరిధిలో ఉన్న అంగన్ వాడీ సెంటర్లను పరిశీలించి అవసరమై మేరకు టాయిలెట్లు, మంచినీరు, విద్యుత్తు వంటి మౌలిక వసతులను కల్పించాలని అదనపు కలెక్టరు సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ కు వాటర్ ఫిల్టర్లను పంపిణీ చేయాలన్నారు. కొన్ని మున్సిపాలిటీలలో శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పునర్నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్లు తమ వద్ద ఉన్న జనరల్ ఫండ్స్ నుండి ఎన్యూమరేటర్లు గా విధులు నిర్వహించిన అంగన్ వాడీ టీచర్లకు వేతనాలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల వివరాలను పరిశీలించి కొన్ని మండలాల మున్సిపల్ కమీషనర్లను పునఃపరిశీలన చేయవలసిందిగా ఆదేశించారు. అంతే కాకుండా ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా కుట్టిస్తున్న విద్యార్థుల యూనిఫాం లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని నిర్ణీత గడువులోగా యూనిఫాంలు కుట్టడం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి సిఈఓ కాంతమ్మ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోసిస్, హౌజింగ్ ఈఈ రమణమూర్తి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ ఆటో బోల్తాపడి ఇద్దరికీ తీవ్ర గాయాలు



కొండుపాక ఏప్రిల్08వుదయం (ప్రతినిధి): వేగంగా వెళుతూ రోడ్డుడివైడర్ ను ఢీకొని అశోక్ లేలాండ్ ఆటో ట్రాలీ బోల్తా పడిన సంఘటనమంగళవారం రోజు కొండపాక శివారులోని మెదక్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద రాజీవ్ రహదారి పైన జరిగింది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా ఖాజీ పేట్ నుండి ఆయిల్ పాకెట్స్ లోడ్ తో హైదరాబాద్ లోని నాగోల్ కు వెళ్తున్న క్రమంలో గూడ్స్ అశోక్ లేలాండ్ ఆటో అతి వేగంతో వెళ్తు డివైడర్ ని డికొని రోడ్డుపై పల్టీలు కొడుతూ పడిపోవడం తో అందులో ఉన్న రామ కృష్ణ వయస్సు 40 సం" ఎడమ చేయి పూర్తిగా తెగి రోడ్డు మీద పడిపోగా, డ్రైవర్ నవీన్ వయస్సు 36 సం" కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి గాయపడిన బాధితులకు ప్రాథమిక చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగ అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించాలని డాక్టర్లు సూచించినట్టు తెలిసింది.

# 356 సర్వే నెంబర్ గల భూములకు పట్టాలు పాస్ బుక్స్ ,ఇవ్వాలి

**లింగగిరి లో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జి నాగయ్య**



చెన్నరావుపెట ఏప్రిల్08వుదయం (ప్రతినిధి): ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం పరిధిలో ఉన్నటువంటి చిన్నరావుపేట నెంబర్ వన్ కాలనీ, ఖాదర్ పేట, జోజిపేట లో ఉన్న 356 సర్వేనెంబర్ గల భూములకి పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వాలని గత 50 సంవత్సరాల నుండి రైతులు భూమిపై కాస్తు చేసుకుంటున్నప్పటికిని ఇప్పటివరకు రైతులకు పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు భూములకు పట్టాలేక ,రైతుబంధు ,రైతు భరోసా రుణమాఫీ, క్రాఫ్ లోన్లు రావడం లేదని అని మండిపడ్డాడు 1971లో ఇందిరాగాంధీ హయాంలో రైతులకు బావులు తవ్వించి, ఎడ్ల బండ్లు ఇచ్చారని 1991 2001, 2005 ఈ యొక్క భూములు అ సైడ్ చేయబడ్డాయని అన్నారు తరవాత లావును పట్టగా ఉన్నాయని అన్నారు అలాగే లింగగిరి లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసం పెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి, పరికి మధుకర్ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు బిల్లా భూపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అబ్బ దాసి అశోక్, చేనురు యాకయ్య, రాజు, మొర్రి శ్రీను,రైతులు తదితరులు పాల్గొన్నారు

# గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ కార్యక్రమం.

**ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్. గౌడ సంఘం జేఏసీ వైస్ చైర్మన్ మల్లేష్ గౌడ్.**



పరకాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బిసి వెల్ఫేర్ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మొకు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మరియు ఆముదాల పెల్లి మల్లేష్ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘం జేఏసీ వైస్ చైర్మన్ గార్ల చేతుల మీదుగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకుల కిట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికులకు ప్రభుత్వం సరైన బడ్జెట్ కేటాయించాలని గీతా వృత్తి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు డిడి డైరెక్టర్ రామ్ రెడ్డి, రవి కుమార్, అందే రవి, రజిని కాంత్, భానుచందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు మోడెం రాజేందర్ గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, కారంగుల రవి గౌడ్, ట్రైనర్లు గునిగంటి బుచ్చి రాములు, తడక వేణు, కామారెడ్డి పల్లె గ్రామ సొసైటీ అధ్యక్షులు చిర్ర సాంబయ్య గౌడ్, మాజీ సర్పంచ్, చిర్ర భద్రయ్య గౌడ్ వివిధ గ్రామాల గీతా కార్మికులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి)యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, కార్మిక శాఖల అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని సూచించారు. ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలు మహిళా సమాఖ్యలకు కేటాయించాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పనకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన నియమ, నిబంధనల యొక్క బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులకు నగదు చెల్లింపు కొరకు కొనుగోలు వివరాలు ఎప్పటి కపుడు ట్యాబ్‌లలో నమోదులు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం విడి విడిగా కొనుగోలు చేయాలని, గుర్తించడానికి వీలుగా మార్కింగ్ చేయాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లింపు ఉంటుందని తెలిపారు. అన్ని కేంద్రాల వివరాలు యాప్ లో రిజిస్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏఈఓలచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ ఎడి కనక శేఖర్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, సహాయ కార్మిక శాఖ అధికారి వినోదా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకట్



అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 8:(వుదయం ప్రతినిధి) అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశానుసారం CMRF చెక్కులు. అన్నపురెడ్డి పల్లి మండలం మర్రిగూడెం, అబ్బుగూడెం గ్రామంలోని పొడిచేటి కొండలరావు, గాలం శివ, అబ్బుగూడెం గ్రామం లోని అర్చన భరత్ ,జబ్బురు శాంత , కర్రీ నాగేష్,కర్రీ మహేశ్వరి కి ఈ కార్యక్రమంలో మర్రిగూడెం, అబ్బుగూడెం గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు, మరకల లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరరావు,దుబ్బాకుల రాము , చెరుకూరి రవి, వీరబోయిన వెంకటేశ్వర్లు, వీరబోయిన పుల్లారావు, సవలం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు...

# కోడిగుడ్ల వ్యాన్ బోల్తా..

బోథ్, ఏప్రిల్08వుదయం (ప్రతినిధి): జాతీయ రహదారిపై వెళుతున్న కోడిగుడ్ల వ్యాన్ నేరడిగొండలోని కొరటికల్ వద్ద ఉన్న డౌనల్ ప్రాంతంలో మంగళవారం బోల్తా పడింది. ఆర్మూర్ నుంచి మహారాష్ట్రలోని సర్కనికి కోడిగుడ్లతో వెళుతున్న వ్యాన్ ఓ బైక్‌ను తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి బోల్తావడినట్లు స్థానికులు తెలిపారు.

దీంతో వ్యాన్ లోని కోడిగుడ్ల ట్రేలు రోడ్డుపై చిందరవందరగా వడిపోయాయి. వ్యాన్‌లోని కోడిగుడ్లు అన్ని పగిలిపోయాయని, ఇద్దరికి స్వల్పగాయలైనట్లు వెల్లడించారు

# బక్తాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ ను సన్మానించిన ఎంపీడీవో.



పరకాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): మల్లక్కపేట బక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అంబిర్ మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించన పరకాల ఎంపీడీఓ అనంతరం మంగళవారం హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులకు పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నదానం కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ... మాజీ వైస్ ఎంపీపీ "భూపతి అంజయ్య"



తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్ 8 ,(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని మాజీ వైస్ యంపిపి భూపతి అంజయ్య అన్నారు. శాలిగౌరారం మండలం, అడ్లూరు గ్రామానికి చెందిన వరికుప్పల శశిరేఖ 36,000 వేలు, దొనకొండ నాగమణిలకు 56,000 వేల రూపాయలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో మంజూరైన చెక్కులను భూపతి అంజయ్య లబ్ధిదారులకు అందజేశాడు.

# 10 న మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం

హైదరాబాద్,ఏప్రిల్07(వుదయం పతినిధి): 10 న ధాత్రి సమగ్ర చనుబాలివ్వడం నిర్వహణ కేంద్రం 'మదర్స్ మిల్క్ బ్యాంక్' ఈ నెల 10 న ప్రారంభిస్తున్నట్లు సుషేనా హెల్త్ ఫౌండేషన్ తెలిపింది. గురువారం ఉదయం 11.00 గంటలకు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో జరిగే ఈ ప్రయరంభోస్సవానికి సీనియర్ పీడియాట్రిషియన్ సుషేన హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ ముర్కి,సుషేన హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సీనియర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ క్రలేటి, మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్– డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపింది .ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లి మరియు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందన్నారు. అంతే కాకుండా తల్లి మరియు పిల్లల అవగాహన పెంచడంలో కీలకమైనదని తెలిపింది.

# అంబేద్కర్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు...



మేట్ పల్లి ఏప్రిల్ 08 (వుదయం విలేఖరి): జగిత్యాల జిల్లా మూరపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు తేదీ 6 నాలుగు 2025 రాత్రి పాక్షికంగా ధ్వంసం చేశారు. ఈ మధ్య ఎటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అనుభవించి రాజ్యాంగాన్ని రచించారు అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి కానీ వారిపై ఇలా వేషం ఎందుకు వెళ్లగక్కుతున్నారో అర్థం కావడం లేదు.

మేము దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం కాబట్టి ఇప్పటికైనా వెంటనే నిందితులను గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్పల్లి మండల అధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు

# అస్తి పన్ను వసూలులో మేట్ పల్లి మున్సిపల్ కి ఉత్తమ అవార్డు...

- మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కు సన్మానం...



మెట్ పల్లి ఏప్రిల్ 8 (వుదయం విలేఖరి): రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్ను వసూలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపాలిటీలకు ప్రభుత్వం అవార్డులు ప్రశంసా పత్రాలు అందజేసింది అందులో భాగంగా మెట్పల్లి మున్సిపాలిటీ అవార్డు ప్రశంస పత్రాలు రావడంతో మెట్ పల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జాజాల రాజగోపాల్ 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్ర మహేంధర్ లు మున్సిపల్ కమీషనర్ టీ మోహన్ ఆర్ఐ అక్షయ్ లను శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో రమేష్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ వాల్ రైటింగ్..




కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గోడపై వాల్ రైటింగ్ రాశారు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సభను భారత రాష్ట్ర సమితి పార్టీ అభిమానులు నాయకులు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మహిళ సమాఖ్య సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

# ఎండాకాలం నీటి సమస్య పై సమీక్ష సమావేశం...

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్...
- అదనపు కలెక్టర్ బి ఎస్ లత



కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): ఎండలో తీవ్రమవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలో 59 వార్డులకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మిషన్ భగీరథ అధికారులతో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు నేటి సమస్య రాలేదని ఇప్పుడు కూడా అలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు వార్డులలో ఏ ఏ ప్రాంతాలలో నీటి సమస్యలు ఎక్కువగా ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నేటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు వాటర్ పైప్లైన్ గ్యాప్స్ లీకేజీస్ గుర్తించి వాటిని మరమ్మత్తులు చేయాలని తెలిపారు మిషన్ భగీరథ వాటర్ ప్రెషర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటికి నీరు ఎక్కువగా అందేలా చూడాలని తెలిపారు నేటి సరఫరా తక్కువగా ఉన్న వార్డులలో యాంకర్లను అందుబాటులో ఉంచాలన్నారు ఈ సమావేశంలో మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ కోరుట్ల మున్సిపల్ కమిషనర్ పల్లె మారుతి ప్రసాద్ మున్సిపల్ డీఈలు ఏఈలు మిషన్ భగీరథ అధికారులు వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలో వసతులు కల్పించాలని వినతి...



కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ లో నిర్మించిన శ్మశాన వాటిక అసంపూర్తిగా ఉన్నందున శ్మశాన వాటికలో నీటి వసతి విద్యుత్ దీపాలు లేనందున్న రాత్రి పూట దహన సంస్కారాలు చేయడం చాలా ఇబ్బందిగా ఉంటుందని వెంటనే మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రతిపాదికన నీటి ట్యాంక్ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కి దళిత నేత చిట్యాల సాయికృష్ణ వినతి పత్రం అందజేశారు.

# రేషన్ కార్డుదారులకు రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం...

- సన్న బియ్యంతో పేదవారింటిలో భోజనం...
- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో మంజునాథ మహిళ సమాఖ్య సేర్ఫ్ ఆధ్వర్యంలో 2024-25 యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకంలో భాగంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టి సన్న బియ్యం లబ్ధిదారుడు కోల సంజీవ్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనం చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్గం ఆదర్శ రైతు గ్రామమని యాసంగి పెద్ద ఎత్తున వరి ధాన్యం దిగుబడి రానుంది పంట మార్పిడి తో కొయ్య మొక్క జొన్న వేయగా రైతులకు లాభ సాటిగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల చొరవతో సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ తో జిల్లాలో 15 కోట్ల బోనస్ అందించడం జరిగిందని గత వేసవి లో వడ్లకు కటింగ్ లేకుండా కొనుగోలుకు చర్యలు తీసుకున్నామన్నారు అకాల వర్షాలు నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఉందన్నారు ప్రతి గ్రామంలో 120 నుండి 200 మెట్రిక్ టన్నుల గోదాం ల నిర్మాణం అవసరం ఉందని ఈ గోదాముల నిర్మాణం వల్ల గన్ని సంచులు మహిళ సమాఖ్య మీటింగ్ విత్తనాలు వర్టిలైజర్ నిల్వకు ఉపయోగపడతాయన్నారు జిల్లా పాలనాధికారు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి అంచనాలు పంపాలని కోరుతున్నానన్నారు. నేషనల్ హై వే విస్తరణతో బైపాస్ లో ఉన్న ఏర్పాటు తో 45 పేద ప్రజల ఇండ్లు కోల్పోయే అవకాశం ఉందని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పించాలన్నారు అంతర్గం డబల్ బెడ్ రూం ఇండ్లకు కరెంట్ నీళ్ళ ఇతర వసతికి కలెక్టర్ 10 లక్షలు మంజూరు చేశారు కేజీబీవీ మహిళ రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటుకు గ్రామానికి అవకాశం కల్పించాలన్నారు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ తో నిజమైన ఆహార భద్రత సన్న బియ్యంతో పేదల కళ్లలో ఆనందం ఇంటిల్లి పాధీ తో వారి యోగ క్షేమాలు మాట్లాడుతూ వారితో కలిసి భోజనం చేశారు రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సన్న బియ్యం పంపిణీ తో అడ్డుకట్ట పడే అవకాశం ఉందన్నారు ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి కి పౌరసరఫరాల శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఉచిత కరెంట్ 500 సిలిండర్ ఉచిత బస్సు 4ఎకరాలకు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం తదితర పథకాలతో ప్రజలకు మేలు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో అధికారుల ప్రజా ప్రతినిధులు పాత్ర గొప్పగా ఉందాన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రమాదేవి ఏడిఏ తిరుపతి నాయక్ ఏపిఎం గంగాదర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి బోనగిరి నారాయణ కొట్టాల మల్లారెడ్డి నోముల శేఖర్ రెడ్డి బాలు స్వామి రెడ్డి శ్రీనివాస్ మల్లారెడ్డి చెరుకు జాన్ బాల ముకుందం నారాయణరెడ్డి రాజేశ్వర్ రెడ్డి అంజన్న అంకం సతీష్ వివిధ హోదాల ప్రజా ప్రతినిదులు నాయకులు గ్రామస్తులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ.!



వరంగల్ /రాయపర్తి ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) : మండలం,మైలారం గ్రామానికి చెందిన,రాయపర్తి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య ,గత కొద్దిరోజుల క్రితం ఆనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,వారిని పరామర్శించి,కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలి అని ఆకాంక్షించారు.తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రేడ్డి ఎల్లా రేడ్డి, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం ప్రజలపై భారం మోపడమే

- బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



వరంగల్, ఏప్రిల్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరను 50 రూపాయలకు పెంచడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలను అంతులేకుండ పెంచి పేద సామాన్య మధ్యతరగతి ప్రజలపై లక్షలాది కోట్ల రూపాయల భారాన్ని మోపి ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చిందన్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్ సందర్భంగా ప్రజలపై ఇకముందు భారాలు మోపమని,ధరలు పెంచమనిహామీ ఇచ్చిన ప్రభుత్వం సోమవారం రోజున గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచి మంగళవారం నుండే అమలు జరిపి ప్రజలపై కోట్లాది రూపాయలు భారాన్ని మోపడం దుర్మార్గమన్నారు. కార్పొరేట్ శక్తులకు లక్షలాది కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలు వాడుకునే గ్యాస్ సిలిండర్ ధర పెంచడం న్యాయమా అని ఆయన ప్రశ్నించారు.

పాలకుల కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలతో నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిన ఈ తరుణంలో వంట గ్యాస్ ధర పెంపు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైందన్నారు . కార్మిక కర్షక కష్ట జీవుల ఆదాయాలలో ఏమాత్రం పెరుగుదల లేదని కానీ నిత్యావసరాల వస్తువుల ధరలు మాత్రం హనుమంతుని తోక లాగా పెరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .

ఇప్పటికే 900 రూపాయల వరకు ఉన్న సిలిండర్ 950 వరకు చేరినందున సామాన్య ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతాయన్నారు. ప్రజలపై భారం మోపే విధానాలను విడనాడి, వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరతగ్గించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన

- లీగల్ సెల్ జిల్లా అథారిటీ సెక్రటరీ గంటా కవితా దేవి



అలంపూర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): పులికల్ గ్రామంలోని ఉన్నత ప్రభుత్వ పాఠశాలను జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ గంటా కవితా దేవి సందర్శించారు. మధ్యాహ్న భోజన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. భోజనాన్ని మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారికి సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ప్రభుత్వం కల్పించిన వసతులను సౌకర్యాలను వినియోగించుకుంటూ చదువుకుని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జహీర్, యాకోబు, రామాంజనేయులు, సుధీర్, మధు, సుమలత, అరుణ పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ పై సమావేశం



అలంపూర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ, సంక్షేమం పైన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (విసిపిసి) సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ శివ లీల ముఖ్య అతిథిగా పాల్గొని బాలలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత గ్రామస్థాయి అధికారుల సహకారంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ గా గ్రామ సర్పంచ్, కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ ఉంటూ 15 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామంలోని బాలల యొక్క సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలి. ముఖ్యంగా బాల్య వివాహాలు బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు, బాలలపై జరుగుతున్న శారీరక మరియు మానసిక వేధింపులను ఈ కమిటీ ద్వారా పరిష్కరించాలి. గ్రామంలోని బడి బయటి పిల్లలందరూ చదువుకునేలా ప్రోత్సహించాలి. అలాగే ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా ఈ కమిటీ సభ్యులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. తమ యొక్క పిల్లలను చదివించి ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే క్రమం తప్పకుండా పాఠశాలకు పిల్లలు హాజరు అయ్యేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలందరూ కూడా స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని సూచిస్తూ ముఖ్యంగా ప్రతి ఒక్కరు స్కూల్ కి వెళ్లి శ్రద్ధగా చదువుకోవాలి మీ యొక్క చదువుపై మీ తల్లిదండ్రులకు మీరే నమ్మకం కల్పించినట్లయితే తల్లిదండ్రులు కూడా చదివించడానికి ఆసక్తి చూపిసారు. అలాగే గ్రామ స్థాయి కమిటీ సభ్యులు అందరూ కూడా గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బడిబయటీ పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరిన పిల్లలను మళ్లీ పాఠశాల మనివెయ్యకుండా చూసుకోవాలని కోరారు, ఎండలు ఎక్కువ గా ఉన్నందున పిల్లలు ఎండవాడ కొట్టకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు మరియు పిల్లల చేత పనులను చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేశ భవిష్యత్తు పిల్లలపైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతంగా విద్యతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు. బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైతన్యం అవ్వాలని, ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. తదుపరి అనంతరం పోషన్ పక్వాడ సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తెల్లమ్మ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆచారి, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఆర్డీఎస్ ఎన్జీవో ప్రతినిధి మధు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘం అధ్యక్షురాలు, గ్రామ పెదలు, పిలలు పాలొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.!

- మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి



వరంగల్ /రాయపర్తి ఏప్రిల్ 8( వుదయం ప్రతినిధి) : గత పదేళ్ళకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందని మందలి ఇంచార్జ్ అప్సర్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో భాగ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు రాహుల్ గాంధీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బురహన్ పల్లి, కొండూరు, గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా అప్సర్ ,రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమాన హక్కులు సమన్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చి స్వేచ్ఛను కాలరాస్తున్న తీరు తీవ్ర అక్షేపనీయంగా ఉందన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. అందుకే రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమానాకులు కలించిన రాజాంగ నిరాత బిఆర్ అంబేదుర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి, టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బెట బాబు, రాష్ట్ర కో కన్వీనర్ కందికట్లరాజయ్య,మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగల నర్సయ్య, భూక్య సమ్మయ్య, మందపూరి మహేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గూగులోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ కుంట రమేష్, కుందూరు రామ్ రెడ్డి ,ఎల్లారెడ్డి, వీరారెడ్డి, గిరిక గాని రాజు, పిరణి ప్రవీణ్, చెడుపాక రాజు, అయిత కమలాకర్, చెడుపాక నాగేష్, రఘుపతి, మద్దెల వెంకటేశరు.

# నల్లబండగూడెం పిఎసిఎస్ ధాన్యం కోనుగోలుకేంద్రంను పరిశీలించిన కలెక్టర్



కోదాడ రూరల్ ఏప్రిల్ 8(వుదయం): కోదాడ మండల పరిధిలోని నల్గొండ గూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం పరిశీలించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దన్నారు.ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ,ఎమ్మార్వో వాజిద్ అలీ,కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి,చిమిర్యాల పిఎసిఎస్ చైర్మన్ కొత్త రఘుపతి రైతులు పాల్గొన్నారు.




# బిజినెస్





## ట్రంప్ టారిఫ్‌లతో మార్కెట్లు అల్లకల్లోలం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల వేటు ప్రపంచ మార్కెట్లలో అల్లకల్లోలం సృష్టిస్తోంది. వరుస నష్టాలతో ఇప్పటికే కుదేలైన మార్కెట్లు.. సుంకాల ప్రకంపనలతో సోమవారం మార్కెట్లు పేకమేడల్లా కుప్పకూలాయి. అమెరికా, యూరప్, ఆసియా స్టాక్ ఎక్స్ఛేంజిలు భారీ నష్టాలను చవి చూశాయి. ఈ ప్రభావంతో దలాల్ స్ట్రీట్‌లోనూ అమ్మకాల వెల్లువ చోటుచేసుకుంది. ఒక్క పూటలో ఓ దశలో దాదాపు రూ.20 లక్షల కోట్ల సంపద తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇ సెన్సెక్స్ ప్రారంభంలో 4000 పాయింట్లు పతనమైంది. తుదకు 2,227 పాయింట్లు లేదా 2.95 శాతం పతనమై 73,137కు దిగజారింది. ఇంట్రాడేలో 71,425.01 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 742 పాయింట్లు లేదా 3.24 శాతం నష్టంతో 22,161కి పడిపోయింది. అన్ని రంగాల సూచీలు నష్టాలు చవిచూశాయి. ఐటి, లోహ, రియాల్టీ, ఆటో, ఫైనాన్షియల్ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్-30లో కేవలం ఒకే ఒక్క సూచీ హిందుస్థాన్ యూనిలీవర్ మాత్రం స్వల్పంగా పెరగ్గా.. మిగతా అన్నీ నేలచూపులు చూశాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.14 లక్షల కోట్లు ఆవిరై.. రూ.389 లక్షల కోట్లకు పరిమితమైం ది. ఈ ఒక్క మార్చిలోనే మదుపర్ల సంపద ఏకంగా రూ.30 లక్షల కోట్లు హరించుకుపోయింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 3.63 శాతం, 3.88 శాతం చొప్పున పతనమయ్యాయి. భారీ నష్టాలతో మదుపర్లు లబోదిబోమన్నారు.

## స్టాక్ మార్కెట్లకు దూరంగా ఉండండి!
## రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



రాహుల్ గాంధీ, యువతను స్టాక్ మార్కెట్ల నుండి దూరంగా ఉండమని హెచ్చరించారు. దేశంలో కేవలం 1% మంది మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని, డబ్బులు సంపాదించడం ఒక భ్రమ అని ఆయన అన్నారు. ట్రంప్ సుంకాల వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్లకు దూరంగా ఉండాలంటూ కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా ఆయన యువతకు ఈ సూచన చేశారు. దేశంలో 1 శాతం జనాభా మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోందని, స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బులు సంపాదించడం అనేది ఒక భ్రమ అంటూ రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలు విధించిన తరువాత భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని రాహుల్ గాంధీ అన్నారు. బిహార్ లోని బెగూసరాయ్‌లో జరిగిన సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై సుంకాలు విధించిన తరువాత స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయన్నారు. దేశంలో ఒక శాతం జనాభా మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని, స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బులు సంపాదించాలని అనుకోవడం భ్రమే అవుతుందన్నారు రాహుల్. అయితే ఈ డిజిటల్ యుగంలో చాలా మంది సులభంగా స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన నష్టపోతున్నారు. కొంతమంది నష్టాలను భరించలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## మా కార్లపైనా సుంకాలు తగ్గించండి



దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం కింద భారత్‌లోకి దిగుమతి అవుతున్న కార్లపై జీరో సుంకాలు ప్రకటించాలని యూరోపియన్ యూనియన్ (ఈయూ) కోరుతోంది. అయితే ఆ చర్చలకు ఒక ముగింపు ఇచ్చే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం సైతం తన ప్రతిపాదనలను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు సంసిద్ధత ప్రకటిస్తోంది. ప్రస్తుతం యూరప్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న కార్లపై 100 శాతం సుంకం విధిస్తుండగా దాన్ని దశలవారీగా 10 శాతానికి తగ్గించేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. దేశీయ పరిశ్రమను రక్షించడం కోసం దిగుమతి కార్లపై సుంకాన్ని కనీసం 30 శాతంగా కొనసాగించాలని ఒకపక్క పరిశ్రమ వర్గాలు కోరుతుండగా ప్రభుత్వం అందుకు భిన్నమైన వైఖరిపై సమాలోచనలు జరుపుతుండటం గమనార్హం. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం దిగుమతి సుంకాలు తగ్గించాలని ఒత్తిడి పెంచుతున్న సమయంలోనే ఈయూ నుంచి కూడా అదే తరహా ప్రతిపాదన రావటం గమనార్హం.

ఎవరి మాట నెగ్గేను: ఈయూ ప్రతిపాదనలకు ప్రభుత్వం తలొగ్గినట్టయితే అది ఫోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి కంపెనీలతో పాటు ఈ ఏడాది దేశంలో విద్యుత్ కార్ల (ఈవీ) విక్రయాలు ప్రారంభించాలన్న ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లాకు కూడా ఒక ఘన విజయమే అవుతుంది. ఈయూ డిమాండ్లను గత వారం ఆటోమొబైల్ పరిశ్రమ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం తెలియచేసింది. అయితే ఈ తాజా పరిస్థితులపై వ్యాఖ్యానించేందుకు వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులు గాని, సియామ్ ప్రతినిధులు గాని నిరాకరించారు. వాస్తవానికి ఏటా 40 లక్షల కార్ల అమ్మకాలు నమోదయ్యే మన ఆటోమొబైల్ మార్కెట్ అత్యంత సురక్షిత మార్కెట్. మరోవైపు ఈవీలపై దిగుమతి సుంకాలు తగ్గించవద్దని టాటా మోటార్స్, మహీంద్రా.. ప్రభుత్వంతో లాబీయింగ్ చేస్తున్నాయి.

## రూపాయికి టారిఫ్‌ల సెగ



అమెరికా టారీఫ్ యుద్ధ అనిశ్చితులకు తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ భారీగా పతనమయ్యింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్ఐఐలు తరలిపోవడంతో రోజు రోజుకు ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 38 పైసలు క్షీణించి 85.82కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 85.79 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.57-85.90 మధ్య కదలాడింది. ముడి చమురు బ్యారెల్ ధర 3.03 శాతం తగ్గి 63.59 వద్ద ముగిసింది. శు క్రవారం సెషన్‌లో రూ.3,483.98 కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. భారత్‌కు ట్రంప్ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామి అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వ వర్గాలకు ట్రంప్ టారీఫ్‌ల చర్యలతో రూపాయి పతనం, మార్కెట్ల క్షీణతతోనైనా మేలుకొలుపు కావాలని నిపుణులు సూచిస్తున్నారు.

రూపాయి పతనంతో దిగుమతి, దిగుమతి ఆధారిత ఉత్పత్తులు భారం కానున్నాయి. బంగారం ధర మరింత పెరగనుంది. అదే విధంగా ప్రభుత్వ విదేశీ అప్పు చెల్లింపులు భారంగా మారనున్నాయి. ఈ పరిణామాలు అంతిమంగా దేశ ఆర్థిక వ్యవస్థను మందగమనంలోకి నెట్టనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## దిగి వస్తున్న బంగారం ధరలు..?



అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. పసిడి ప్రియులకు అదిరి పోయే శుభవార్త. భారత బులియన్ మార్కెట్‌లో గత ఐదారు రోజులుగా పసిడి ధరలు దిగి వస్తున్నాయి. ఇది వరకు భారీగా పెరిగిన బంగారం ధరలు.. ఇప్పుడు క్రమంగా నేల చూపులు చూస్తున్నాయి. మంగళవారం (ఏప్రిల్ 8న) ధరలకు బ్రేకులు పడ్డాయి. ప్రస్తుతం దేశీయంగా తులం బంగారం ధర రూ.90,370 వద్ద ఉంది అయితే బంగారం ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,520 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది. బెంగళూరులో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది.

చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా,

కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

## భారీ లాభాలతో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లు!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రకటన తర్వాత వరుసగా మూడు రోజులుగా క్షీణతను చూస్తున్న ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ఇప్పుడు కోలుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఏప్రిల్ 8న భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 1200 పాయింట్ల లాభంతో ట్రేడైంది. అదే సమయంలో నిఫ్టీ కూడా 400 పాయింట్లు పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ కూడా దాదాపు 800 పాయింట్లు పుంజుకుంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 కూడా 1000 పాయింట్లకు పైగా లాభపడింది. ఈ క్రమంలో మార్కెట్లో ఎక్కడ చూసినా



కొనుగోళ్లు కనిపిస్తున్నాయి. నిఫ్టీలోని యాభై స్టాక్స్ అన్నీ గ్రీన్ మార్క్‌లో ప్రారంభమై దూసుకెళ్తున్నాయి. దీంతో అనేక మంది మదుపర్లు లాభపడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. నిన్న, భారత మార్కెట్ ప్రారంభమైన వెంటనే అది 3000 పాయింట్లు పడిపోయింది. 2024 ఎన్నికల తర్వాత ఒకే రోజులో ఇది అతిపెద్ద తగ్గుదల. నిన్న ఒక్కరోజు కేవలం 5 నిమిషాల్లోనే రూ.19 లక్షల కోట్ల నష్టాన్ని చూవి చూశారు ఇన్వెస్టర్లు. కానీ నేడు స్టాక్ మార్కెట్ తన గమనాన్ని మార్చుకుంది.

# జాతీయం – అంతర్జాతీయం

## దేశ వ్యాప్త కులగణన అత్యవసరం




పాట్నా : అణగారిన వర్గాల సాధికారత, అభ్యున్నతే తమ పార్టీ ముందున్న తక్షణ కర్తవ్యం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. సోమవారం బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ సదస్సులో ఆయన ప్రసంగించారు. బీహార్‌లో తప్పిదాలతో తమ పార్టీ చాలా వరకూ గుణపాఠాలు నేర్చుకుందన్నారు. సామాజిక , వర్గ ఆర్థిక విషయాల పరంగా బీహార్‌కు ప్రత్యేకత ఉంది. అణగారిన వర్గాలకు అక్కడ సర్వతోముఖాభివృద్ధి ద్వారా న్యాయం చేయడంలో విఫలం అయ్యామని , లోపం ఎక్కడ జరిగిందనేది బేరీజు వేసుకుంటామని లోక్‌సభలో విపక్ష నేత అయిన రాహుల్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు నెలల ముందు ఇక్కడి పరిస్థితి నేపథ్యంలో రాహుల్ స్పందించారు. బీహార్‌లో ఆర్జేడీ, వామపక్షాల కూటమిగా కాంగ్రెస్ ఈ ఎన్నికలలో బలీయ అధికార పక్షం ఎన్‌డిఎతో తలపడనుంది. సంవిధాన్ సురక్షా సమ్మేళన్ పేరిట రాజ్యాంగ పరిరక్షణ ఇతివృత్తంతో ఇక్కడ సదస్సు జరిగింది. దేశంలో ప్రధాని మోడీ నాయకత్వపు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పాలనకు శ్రీకారం చుట్టిందని రాహుల్ విమర్శించారు. మొత్తం జనాభాలో కేవలం అయిదు శాతం ప్రాతినిధ్యం వహించే పట్టుమని 10 నుంచి 15 మంది మొత్తం కార్పొరేట్ వ్యవస్థను శాసిస్తున్నారని రాహుల్ స్పందించారు. బీహార్‌లో తాము సరైన విధంగా వ్యవహరించలేదని అంగీకరించే వ్యక్తులలో తాను మొదటివాడిని అని , ఇక్కడ తమ వ్యవహార శైలి ఉండాల్సిన రీతిలో లేదన్నారు. అయితే పొరపాట్లను చక్కదిద్దుకుని ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. తమ పార్టీ, మిత్రపక్షాలతో కలిసి ఇక్కడి ఎస్‌సిలు, ఎస్‌టిలు , ఒబిసిల, పూర్తిగా వెనుకబడ్డ వర్గాల , మైనార్టీల మేలుకు పాటుపడాల్సి ఉంటుందన్నారు. చాలా కాలం వరకూ బీహార్‌లో ప్రాబల్యం చాటుకున్న కాంగ్రెస్ 1990 నాటి మండల్ ఉద్యమంతో పూర్తిగా వెనుకబడింది. ఇతర పార్టీలతో పొత్తులతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఇటీవలి కాలంలో తాము చర్యలు చేపట్టామని వివరించారు. అయితే ఇవి గణనీయం అయినవి కాకపోవచ్చు, కానీ కీలకమైనవే. జిల్లా స్థాయి కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణ జరిగింది.

## ఇజ్రాయిల్ దక్షిణ ప్రాంతంపై రాకెట్ల ప్రయోగం

కైరో :గాజా పౌరులపై ఇజ్రాయిల్ ఊచకోతకు ప్రతిస్పందనగా ఆదివారం ఇజ్రాయిల్ దక్షిణ ప్రాంతంలోని నగరాలపై రాకెట్లను ప్రయోగించినట్లు హమాస్ ప్రకటించింది. అదే సమయంలో ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో సుమారు 39 మంది మరణించారని గాజాలోని స్థానిక ఆరోగ్య అధికారులు తెలిపారు. హమాస్ ప్రయోగించిన 10కి పైగా రాకెట్లను అడ్డుకున్నామని, అయితే అధిక శాతం నగరాలను నాశనం చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. దక్షిణ నగరమైన అష్కెలాన్‌లో ప్రత్యక్ష దాడి జరిగినట్లు ఇజ్రాయిల్ ఛానల్ 12 స్పష్టం చేసింది. ధ్వంసమైన ప్రాంతాలకు సహాయక బృందాలు వెళుతున్నాయని తెలిపింది. సెంట్రల్ గాజాలోని డెయిర్ అల్–బలాహ్ నగరంలోని పలు జిల్లాలను స్థానికులు వదిలివెళ్లాల్సిందిగా ఇజ్రాయిల్ సైన్యం ఆదివారం రాత్రి ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గతంలో ఈప్రాంతంలో రాకెట్ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. దాడికి ముందు ఇది చివరి హెచ్చరిక అని కూడా పేర్కొంది.



## దక్షిణ కొరియాలో జూన్ 3న అధ్యక్ష ఎన్నికలు!

దక్షిణ కొరియా: దక్షిణ కొరియాలో అధ్యక్ష ఎన్నికలు జూన్ 3న నిర్వహించే అవకాశం ఉందని ఆ దేశ మంత్రి వర్గం సోమవారం ప్రకటించింది. గత వారం స్వల్పకాలిక మార్షల్ లా ప్రకటన కోసం యూన్ సుక్ యోల్‌ను తొలగించిన తర్వాత ఈ ఎన్నికలు జరగనున్నాయి. చట్టం ప్రకారం అవసరం లేకపోయినా మంగళవారం జరిగే సమావేశంలో మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంటుందని, ఈ కార్యక్రమానికి సెలవుదినం ఆమోదించాల్సి ఉందని ఒక ప్రభుత్వ అధికారి చెప్పినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 3న మార్షల్ లా డిక్రీ జారీ చేయడం, పార్లమెంటరీ కార్యకలాపాలను నిలిపివేయడానికి దళాలను సమీకరించడం ద్వారా తన అధికారిక విధిని ఉల్లంఘించారనే కారణంతో యూన్‌ను రాజ్యాంగ న్యాయస్థానం తొలగించింది.

ప్రస్తుత అధ్యక్షుడు మరణిస్తే లేదా పదవి నుండి తొలగించబడితే 60 రోజుల్లోపు కొత్త అధ్యక్ష ఎన్నిక జరగాలని చట్టం కోరుతోంది. మీడియా నివేదికలలో పేర్కొన్న తేదీ తుది కాదని, తాత్కాలిక అధ్యక్షుడు, ప్రధాన మంత్రి హాన్ డక్–సూ ప్రకటించే వరకు అది అధికారికంగా మారదని జాతీయ ఎన్నికల కమిషన్ అధికారి ఒకరు తెలిపారు.

## అమెరికాలో నిరసన జ్వాలలు



వాషింగ్టన్ : అమెరికాలో ఆ దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదరవుతున్నది. ట్రంప్, ఆయన యంత్రాంగంలో భాగమైన ప్రపంచ సంపన్నుడు, వివాదాస్పద డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న టెస్లా అధినేత ఎలన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ చర్యలతో వారు తమ ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు. తన,మన అనే తేడా లేకుండా ప్రపంచ దేశాలన్నింటిపైనా వరుసగా సుంకాలు పెంచుతూ టారిఫోన్మాదంతో రెచ్చిపోతున్న ట్రంప్ తీరును, డోజ్ పేరిట ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను కుదించివేస్తున్న మస్క్ వైఖరిని నిరసిస్తూ పెద్ద పెట్టన ఈ ఆందోళనల్లో అమెరికన్లు నినదించారు. 'హ్యాండ్స్ ఆఫ్' అనే ఈ నిరసన కార్యక్రమాన్ని మూవ్ ఆన్, ఇన్‌డివిజుబుల్, ది ఉమెన్స్ మార్చ్, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూప్లస్, న్యాయవాదులు, అనుభవజ్ఞుల సంస్థలు వంటి 150కి పైగా గ్రూపుల సంకీర్ణం నిర్వహించింది. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో అప్రమత్తమై ప్రస్తుతం ఈ ఆందోళనలను జరిపింది. యూఎస్‌లోని అన్ని 50 రాష్ట్రాలతో పాటు యూరప్‌లోని బెర్లిన్, లండన్ వంటి కీలక నగరాల్లోనూ ఆందోళనకారులు నిరసనలు నిర్వహించారు. 'హ్యాండ్స్ ఆఫ్'గా పిలవబడే ఈ ప్రదర్శనలు. . ట్రంప్ శ్వేత సౌధంలోకి అధ్యక్షులుగా మళ్లీ అడుగుపెట్టిన తర్వాత నిరసనకారుల నుంచి ఎదురైన అతిపెద్ద ప్రతిఘటన ఇదే కావటం గమనార్హం.

## కెనడా పార్లమెంట్‌కు తాళాలు




ఒట్టావా: కెనడా పార్లమెంటు భవనాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం భవనంలోకి గుర్తు తెలియని దుండగుడు ప్రవేశించడంతో ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. పార్లమెంట్ హిల్‌లోని తూర్పు బ్లాక్‌లోకి ప్రవేశించిన ఓ వ్యక్తి రాత్రంతా లోపలే ఉన్నాడన్నారు. అయితే, అతడి వద్ద ఆయుధాలు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేదు.

శనివారం రాత్రి ఓ వ్యక్తి పార్లమెంట్ భవనంలోకి చొరబడడం గుర్తించిన అధికారులు అప్రమత్తమయ్యారు. భవనం చుట్టూ పోలీసులను మోహరించారు. తూర్పు బ్లాక్‌లో ఉన్న సిబ్బంది మొత్తం ఒకే గదిలోకి చేరుకొని తాళాలు వేసుకోవాలని సూచించారు. పార్లమెంటుకు సమీపంలోని రోడ్లని మూసివేస్తున్నామని.. ప్రజలెవరూ అటువైపు రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఆ దుండగుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల 28న జరగనున్న ముందస్తు ఎన్నికల నేపథ్యంలో కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ మార్చి 23న పార్లమెంటును రద్దు చేశారు. అక్టోబర్ 27న జరగాల్సిన ఎన్నికలను దాదాపు ఆరు నెలలకు ముందుగానే నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్లమెంట్ భవనంలోకి దుండగుడు ప్రవేశించడంపై అధికారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## నయా ఫాసిస్ట్ ధోరణులపై పోరాటం



మధురై : మదురైలో విజయవంతంగా జరిగిన సిపిఐ(ఎం) మహాసభ చరిత్రలో అత్యంత విశేషమైనదని ఆ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రణలో ఉన్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టి హెచ్చరికను మహాసభ జారీ చేసిందని ఆయన తెలిపారు, మోడీ పరిపాలన నయా–ఫాసిస్ట్ ధోరణులను వ్యక్తం చేస్తోందని, ఈ నయా ఫాసిస్ట్ ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాలని మహాసభ పిలుపునిచ్చిందని, ఈ పిలుపును ప్రజలు స్వీకరిస్తారని బేబి పేర్కొన్నారు. మహాసభ విజయవంతంగా ముగిసిందని, దీనికి నిర్మాణ నైపుణ్యం, సమిష్టి భాగస్వామ్యం కారణమని స్పష్టం చేశారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మదురైలోని తెప్పకుళంలో పార్టీ సీనియర్ నాయకుడు వి.రామమూర్తి విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత ఎంఎ బేబి 'దేశాభిమాని'తో మాట్లాడారు. తమిళనాడు ప్రజలకు పార్టీ పట్ల ఉన్న ప్రేమ, నమ్మకం సమావేశం అంతటా, రెడ్ వలంటీర్ మార్చ్, లక్షలాది మంది హాజరైన బహిరంగ సభలో స్పష్టంగా కనిపించిందని తెలిపారు. 1953, 1972లో మదురైలో జరిగిన పార్టీ మహాసభలు కూడా చరిత్రలో కీలకమైనవి. 1972లో జరిగిన తొమ్మిదవ మహాసభలో, ఇందిరా గాంధీ పాలనలో మితిమీరిన నిరంకుశ ధోరణులు, అర్ధ–ఫాసిస్ట్ నియంతృత్వానికి వ్యతిరేకంగా దేశాన్ని పార్టీ హెచ్చరించింది. ఆ తర్వాత కొద్దికాలానికే ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని ప్రకటించారని బేబి గుర్తు చేశారు. 'కె. బాలకృష్ణన్, మదురై ఎంపి సు వెంకటేశన్ నేతృత్వంలోని నిర్వాహక కమిటీ, అన్ని వర్గాల ప్రజలను మహాసభలో భాగం చేయడంలో అద్భుతమైన పని చేసింది. ప్రజల ఉత్సాహాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. ఎర్ర దండు కవాతు క్రమశిక్షణ, బహిరంగ సభ ఉత్సాహం నిర్మాణ నైపుణ్యానికి నిదర్శనాలు. బహిరంగ సభ ముగింపులో వర్షం కురుస్తున్నప్పటికీ, ప్రజలు ప్రసంగాన్ని ఉత్సాహంగా విన్నారు' అని బేబి తెలిపారు.

## మంట గ్యాస్ రూ.50 పెంచిన చమురు




న్యూఢిల్లీ: వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేంద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలు లోకి వస్తాయి. ఉజ్వల పథకం లబ్ది దారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగ దారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్ కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులుఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది.కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ పురి ఈ విషయాన్ని ప్రకటించారు. ఇక ముందు ప్రతి 2,3 వారాలకు ఒక సారి ప్రభుత్వం వంటగ్యాస్ సిలెండర్ ల ధరలను సమీక్షించి తగిన నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి తెలిపారు.

చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్ట పోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేంద్రప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ లోని రెవెన్యూ విభాగం ఓ నోటిఫికేషన్ లో ఈ విషయాన్ని ప్రకటించింది. పెట్రోల్ పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 13 కు పెంచారు.

అలాగే డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 10 కి పెంచారు. అయితే ఈ పెంపు వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.

## సివిల్ వ్యవహారాలను క్రిమినల్ కేసులుగా మారుస్తున్నారు



న్యూఢిల్లీ : 'ఉత్తర ప్రదేశ్‌లో చట్టబద్ధ పాలన పూర్తిగా స్తంభించింది' అని సుప్రీం కోర్టు సోమవారం విమర్శించింది. సివిల్ కేసుల్లో రాష్ట్ర పోలీసులు దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్‌లు తమ దృష్టికి వచ్చిన తరువాత కోర్టు ఆ వ్యాఖ్య చేసింది. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చట్టాన్ని ఎందుకు తీసుకువచ్చారో వివరిస్తూ అఫిడవిట్లు దాఖలు చేయవలసిందిగా యుపి పోలీస్ డైరెక్టర్‌జనరల్ (డిజిపి), గౌతమ్ బుధ్ నగర్ జిల్లా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. 'ఉత్తర ప్రదేశ్‌లో చట్ట పరిపాలన పూర్తిగా స్తంభించింది. సివిల్ వ్యవహారాన్ని క్రిమినల్ కేసుగా మార్చడం ఆమోదయోగ్యం కాదు' అని సిజెఐ అన్నారు. సివిల్ వివాదాలు పరిష్కారం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయని ఒక న్యాయవాది అన్నప్పుడు బెంచ్ ఆగ్రహించింది. 'యుపిలో జరుగుతోంది తప్పు. ప్రతి రోజు సివిల్ దావాలను క్రిమినల్ కేసులుగా మారుస్తున్నారు. అది అసంబద్ధం. కేవలం డబ్బు ఇవ్వకపోవడాన్ని ఒక నేరంగా మార్చజాలరు' అని సిజెఐ అన్నారు. 'ఐఒ (దర్యాప్తు అధికారి)ని సాక్షి బాక్స్‌లోకి రావలసిందని ఆదేశించగలం. ఐఒను సాక్షి బాక్స్‌లో నిల్చుని క్రిమినల్ కేసును వివరించమనండి. మీరు చార్జిషీట్లు దాఖలు చేసే విధం ఇది కాదు' అని సిజెఐ పేర్కొన్నారు. 'ఐఒను గుణపాఠం నేర్చుకోనివ్వండి' అని ఆయన అన్నారు. 'సివిల్ కేసులు ఎక్కువ వ్యవధి తీసుకుంటాయనే కారణంగా మీరు ఒక ఎఫ్‌ఐఆర్ దాఖలు చేసి క్రిమినల్ చట్టాన్ని అమలులోకి తెస్తారా' అని కూడా బెంచ్ అడిగింది. దిగువ కోర్టులో సాక్షి బాక్స్‌లో నిల్చొని, ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదును సమర్థించాలని నోయిడా సెక్టార్ 39కు సంబంధించిన పోలీస్ స్టేషన్ ఐఒను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. తమపై దాఖలుచేసిన క్రిమినల్ కేసు రద్దుకు నిరాకరించిన అలహాబాద్ హైకోర్టుపై న్యాయవాది చాంద్ ఖురేషి ద్వారా దాఖలైన నిందితులు దేబు సింగ్, దీపక్ సింగ్ పిటిషన్‌ను బెంచ్ విచారిస్తోంది. నోయిడాలోని ఒక దిగువ కోర్టులో పిటిషనర్లపై క్రిమినల్ కేసు విచారణను సర్వోన్నత న్యాయస్థానం నిలుపుదల చేసింది. అయితే, వారిపై గల చెక్ బౌన్స్ కేసు కొనసాగుతుందని బెంచ్ స్పష్టం చేసింది. ఐపిసి సెక్షన్ 406 (నమ్మక ద్రోహం), 506 (నేరపూరిత బెదిరింపు), 120బి (క్రిమినల్ కుట్ర) కింద నోయిడాలో ఆ ఇద్దరిపై ఒక ఎఫ్ఐఆర్ దాఖలైంది.

## 'వివి ప్యాట్' పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ: ఎన్నికల సమయంలో ఎలక్ట్రానిక్ కౌంటింగ్‌తో పాటు ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రెయిల్ (వివిప్యాట్) స్లిప్‌లను వంద శాతమూ చేతితోనే లెక్కించేలా ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టు గతేడాది ఆగస్టు 12న ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ హంస్‌రాజ్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌లతో కూడిన బెంచ్ సోమవారం తోసిపుచ్చింది. ఢిల్లీ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి తమకు ఎలాంటి సహేతుకమైన కారణం కనిపించడం లేదని, అందువల్లే ఈ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నామని చీఫ్ జస్టిస్ తెలిపారు. గతంలో ఇలాంటి అంశాలను లేవనెత్తుతూ తన నేతృత్వంలోని బెంచ్ తీర్పునిచ్చిందని, మళ్లీ మళ్లీ దీనిపై ఆందోళన చెందడం సరికాదని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం)ను వివిప్యాట్ స్లిప్‌లతో వంద శాతమూ సరిపోల్చాలంటూ గతంలో దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చుతూ సుప్రీంకోర్టు, ఇవిఎంలు సురక్షితమైనవి, సులభమైనవి, భద్రమైనవి, ఓటరుకు సులువుగా వుండేవని పేర్కొంది. జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పులను ఉదహరిస్తూ గతేడాది ఆగస్టు 12న ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

## వక్ఫ్ చట్టంపై సుప్రీంలో లా బోర్డు పిటిషన్

న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం 2025కు వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ సవరణల రాజ్యాంగ బద్ధతను బోర్డు సోమవారం సవాలు చేసింది. వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం , రాష్ట్రపతి ఆమోదం , చట్టం అయిన నేపథ్యంలో ఈ విషయం ఇప్పుడు కోర్టు వ్యాజ్యానికి దారితీసింది. పర్సనల్ లాబోర్డు పిటిషన్‌ను అత్యవసర ప్రాతిపదికన విచారించేందుకు అన్ని విషయాలు పరిశీలిస్తామని ఉదయం ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది.జమాయిత్ ఉలామా ఇ హింద్, మజ్లిస్ నేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసి , కాంగ్రెస్ ఎంపి మెహమ్మద్ జావెద్, ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ ఇతరుల పిటిషన్లు కూడా ధర్మాసనం పరిశీలనకు వచ్చాయి. తాము సవరణ బిల్లును సవాలు చేసిన విషయాన్ని ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధి ఎస్‌క్యూఆర్ ఇల్యాస్ సోమవారం విలేకరులతో మాట్లాడారు. చేపట్టిన సవరణలు రాజ్యాంగ వ్యతిరేకం, ఏకపక్షం, ఓ వర్గం అభిప్రాయాలను పట్టించుకోకుండా ఉన్నాయని విమర్శించారు. రాజ్యాంగపు ఆర్టికల్ 25, 26 ల పరిధిలో సంక్రమించే ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా మొత్తం వక్ఫ్ నిర్వహణను తమ చెప్పుచేతల్లోకి తెచ్చుకునే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరించిందని తెలిపారు. ఈ క్రమంలోనే ముస్లిం మైనార్టీలను వారి సొంత మత పరమైన ధార్మిక విషయాలలో కూడా దూరం పెట్టేలా చేశారని విమర్శించారు. ముస్లిం వర్గాలు తమ మత స్వేచ్ఛను నిర్వహించుకునేవీలు లేకుండా చేసేశారని స్పందించారు.సవరణల విషయాలో ముస్లిం లా బోర్డు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు, మతపరమైన సంస్థల హక్కులను కాలరాచేలా సవరణలు చేశారని తెలిపారు. పలు మత వర్గాలకు ఉండే నియంత్రణను ముస్లిం వక్ఫ్‌కు నిరాకరించినట్లు అయిందని ముస్లిం లా బోర్డు స్పందించింది.

# చక్కని ఆరోగ్యం

## ప్రతి రోజూ ఈ ఒక్కటి తినండి.. యవ్వనంగా కనిపిస్తారు..!

బ్రోకోలీ అనే కూరగాయను ఎక్కువగా విదేశాల్లో తింటారు. కానీ ఇటీవల కాలంలో మనదేశంలో కూడా దీని ప్రాధాన్యత పెరిగిపోతుంది. ముఖ్యంగా ఆరోగ్యవంతమైన జీవనశైలిని పాటించాలనుకునేవారు బ్రోకోలీని తినడం ప్రారంభిస్తున్నారు. దీనిలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. అందులోని పోషకాలు మన చర్మానికి అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. బ్రోకోలీలో విటమిన్ C, విటమిన్ K, విటమిన్ A, విటమిన్ E లతో పాటు బీటా కెరోటిన్, ఫైటోన్యూట్రియెంట్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో టాక్సిన్లు తొలగించడంలో సహాయపడతాయి. చర్మ కణాల పునరుత్పత్తి ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దాంతో చర్మం తాజాగా, మెరిసేలా కనిపిస్తుంది. బ్రోకోలీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని సూర్యకాంతి కారణంగా కలిగే హానికర ప్రభావాల నుండి కాపాడతాయి. అల్ట్రావయలెట్ రేడియేషన్ వల్ల చర్మం గోధుమగా మారడం, మచ్చలు రావడం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయకరంగా ఉంటుంది. బ్రోకోలీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇది చర్మానికి తేమను అందిస్తుంది. వేసవిలో పొడిగా మారే చర్మాన్ని మృదువుగా, మెత్తగా ఉంచుతుంది. దీని తినడం వల్ల చర్మంపై పొడిబారడం తగ్గి, సహజ మెరుపుతో మెరిసిపోతుంది. బ్రోకోలీలో విటమిన్ K సమృద్ధిగా ఉంటుంది. ఇది చర్మంపై ఉండే నల్ల మచ్చలు, మొటిమల మచ్చలు, గాయం మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. సహజమైన ప్రక్రియ ద్వారా చర్మాన్ని క్రమంగా శుభ్రంగా చేస్తుంది.బ్రోకోలీలో ఉండే బీటా కెరోటిన్ చర్మానికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేయడంలో తోడ్పడుతుంది. దాంతో చర్మం ఉజ్వలంగా మారుతుంది. వయస్సు పెరిగినా చర్మం యవ్వనంగా కనిపించడానికి ఇది సహాయపడుతుంది.బ్రోకోలీలో ఉండే విటమిన్ A చర్మంపై ఉండే అధిక ఆయిల్ ఉత్పత్తిని నియంత్రిస్తుంది. ఎక్కువ జిడ్డు ఉన్నవారికి ఇది సహాయపడుతుంది. అదే సమయంలో చర్మం పొడిబారకుండా కూడా చూస్తుంది. ఇది ఒక విధంగా బ్యాలెన్స్‌డ్‌గా చర్మాన్ని ఉంచుతుంది. ప్రతి రోజు ఆహారంలో బ్రోకోలీని చేర్చడం వల్ల చర్మానికి మేలు మాత్రమే కాకుండా.. మొత్తం శరీర ఆరోగ్యానికి



ఉపయోగపడుతుంది. ఇది ముడిగా, సలాడ్‌లా, లేదా తక్కువ ఉప్పుతో వేసి పక్క వంటకంగా తినవచ్చు. బ్రోకోలీ వల్ల చర్మం కాంతివంతంగా మారడమే కాదు.. వయస్సు ప్రభావాలు ఆలస్యం అవుతాయి.



## మెంతుల్లో ఉన్న ఆరోగ్య రహస్యాలివే..

ప్రతి నలుగురిలో ఒకరు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ రోజుల్లో ఇవి సర్వ సాధారణంగా మారిపోయాయి. ఎక్కడి నుంచి ఎలా మన శరీరంపై ఇవి దాడి చేస్తున్నాయో తెలియదు కానీ షుగర్, అధిక బరువు అనేవి మనలో చాలా మందికి అతిపెద్ద సమస్యగా మారాయి. అయితే, ఇప్పటికే ఈ సమస్యల బారిన పడిన వారు లేదా హెల్తీ లైఫ్ స్టయిల్ మొదలు పెట్టాలనుకునే వారికి మెంతులు ఎంతో ఉపయోగపడతాయి. మన ఇంటి వంటగదిలో దొరికే మెంతులు ఒక సాధారణ సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు – అవి ఆరోగ్యానికి ఒక వరం ఓ వరం. ఈ చిన్న గింజల్లో దాగిన అద్భుత లాభాలు గురించి తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు. అవి మీ శరీరాన్ని ఎలా ఫిట్‌గా ఉంచడమే కాకుండా ఎన్నో రకాల పోషకాలను కూడా అందిస్తాయి. మీ రోజును మెంతులతో స్టార్ట్ చేస్తే మీకున్న దీర్ఘకాలిక వ్యాధులపై ఎంతో ప్రభావవంతంగా పనిచేయగలవు. మరి వీటిని ఎలా వాడాలో మీరే చూసేయండి. మెంతులు వంటలకు రుచిని జోడించడమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా గొప్పగా పనిచేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మెంతుల్లో ఉండే పీచు, ఆల్కలాయిడ్స్, ఇన్సులిన్‌ను ప్రేరేపించే 2–ఆక్సోగ్లుటేట్ అనే పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడతాయి. అందుకే మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నవాళ్లు లేదా టైప్–2 డయాబెటిస్ ఉన్నవాళ్లు ప్రతిరోజూ మెంతులను తమ ఆహారంలో చేర్చుకుంటే షుగర్‌ను నియంత్రించవచ్చని అంటున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ బృందం చేసిన ఒక పరిశోధనలో కూడా మెంతుల్లోని పోషకాలు ఔషధ గుణాలు డయాబెటిస్‌ను అదుపులో ఉంచడానికి తోడ్పడతాయని తేలింది. మెంతుల్లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ లాంటివి సమృద్ధిగా ఉంటాయి. జీర్ణ సమస్యల నుంచి చక్కెర స్థాయిల వరకూ, చర్మ సౌందర్యం నుంచి జుట్టు ఒత్తుగా మారడం వరకూ – ఇవి అన్నింటికీ పనిచేస్తాయి. కానీ, వీటిని సరిగ్గా ఉపయోగించుకోకపోతే ఫలితాలు రావు. మెంతి నీళ్లు.. రాత్రంతా మెంతి గింజలను నీటిలో నానబెట్టి, ఉదయాన్నే ఆ నీటిని తాగండి. జీర్ణశక్తి పెరుగుతుంది, బరువు తగ్గడానికి కూడా సాయం చేస్తుంది. గింజలను కూడా తినేయొచ్చు.మెంతి పొడి.. కూరల్లో, చపాతీ పిండిలో మెంతి పొడి కలపండి. రుచితో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.మెంతి టీ.. మెంతి గింజలను నీటిలో వేసి మరిగించి, టీలా తాగండి. గొంతు నొప్పి, జలుబుకు ఇది అద్భుతంగా పనిచేస్తుంది.

## భోజనం తర్వాత పెరుగు ఎందుకు తినాలో తెలుసా?

భోజనం చివరిలో పెరుగు తినే ఆచారం ఇప్పటికీ చాలా మంది ఆచరిస్తున్నారు. నేటి కాలంలో చాలా మంది దీనిని పాటించకపోవచ్చు. కానీ దీని వల్ల మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. దక్షిణాది భారతంలో దాదాపు అందరి ఆహారపు అలవాట్లు ఒకేలా ఉంటాయి. ముఖ్యంగా భోజనం చివరిలో పెరుగు తినే ఆచారం ఇప్పటికీ అందరూ ఆచరిస్తున్నారు. నేటి కాలంలో చాలా మంది దీనిని పాటించకపోవచ్చు. కానీ దీని వల్ల మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. కొంతమంది పెరుగు లేదా పాలతో తయారు చేసిన ఉత్పత్తులను తినడానికి ఇష్టపడరు. అది వారి వారి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. కానీ ఇవి కాకుండా పెరుగు తినడానికి ఇష్టపడేవారు భోజనం చివరిలో పెరుగు తప్పనిసరిగా తీసుకోవాలి. ఎందుకంటే ఇది మీకు తెలియని అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మరి భోజనం చివరిలో పెరుగు ఎందుకు తినాలి? పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. అవి మంచి



బ్యాక్టీరియా. అవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మనం తినే భోజనంలో మసాలాలు ఎక్కువగా ఉన్నప్పుడు, చివర్లో పెరుగు తినడం వల్ల కడుపు చల్లగా అనిపిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం.. పెరుగు మన శరీరంలోని వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలను సమతుల్యం చేస్తుంది. వీటిలో దేనినైనా ఎక్కువగా తీసుకోవడం లేదా తక్కువగా తీసుకోవడం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు తీవ్రమవుతాయి. కాబట్టి పెరుగును ఎల్లప్పుడూ భోజనం చివరిలో తినాలని అంటారు. భోజనం చివరిలో పెరుగు తినకపోవడం వల్ల తక్షణ సమస్యలు రాకపోవచ్చు. కానీ దీర్ఘకాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడవచ్చు. కారంగా ఉండే ఆహారం తిన్న తర్వాత అసిడిటీ, మంట, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనిని నివారించడానికి పెరుగు మీకు సహాయం చేస్తుంది. అంతేకాకుండా పెరుగులోని మంచి బ్యాక్టీరియా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు దీన్ని పూర్తిగా తినడం మానేసినప్పుడు, వ్యాధులను నివారించే శరీర సామర్థ్యం క్రమంగా బలహీనపడుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోజుకు సుమారు 100–150 గ్రాముల పెరుగు తీసుకోవడం మంచిది. కానీ మీకు జలుబు స్వభావం ఉంటే పెరుగు తినేటప్పుడు గొంతు నొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల 50–75 గ్రాముల కంటే ఎక్కువ పెరుగు తినకూడదని నిపుణులు అంటున్నారు. కొంతమంది పెరుగును ఎక్కువగా తీసుకుంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ రకమైన అలవాటు అసిడిటీకి దారితీస్తుంది. కొంతమంది మాంసంతో పెరుగు తింటారు. ఇది జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. మీ ఆరోగ్యానికి మంచిదని భావించి, మీకు నచ్చిన విధంగా తినడం అంత మంచిది కాదు. సరైన సమయంలో, సరైన పరిమాణంలో తీసుకుంటేనే పెరుగు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు.


## మామిడి పూత ఎప్పుడైనా తిన్నారా?

వేసవిలో వచ్చే మామిడి పండ్లను చూస్తేనే తినాలని అనిపిస్తుంది. రకరకాల మామిడి పండ్లు ఈ కాలంలో ఊరిస్తుంటాయి. అయితే మామిడి పండుకే కాదు, చెట్టుకు కూడా అనేక ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతారు. మామిడి పండ్లే కాకుండా, దాని ఆకులు, బెరడు, పువ్వులు కూడా ఆరోగ్యానికి మంచివట. వేసవిలో అందం, ఆరోగ్యం రెండింటినీ కాపాడుకోవాలనుకునే వారు మామిడి పండ్లను తినాలని పోషకాహార నిపుణులు అంటున్నారు. మామిడి పండుకే కాదు, చెట్టుకు కూడా అనేక ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతారు. మామిడి పండ్లే



కాకుండా, దాని ఆకులు, బెరడు, పువ్వులు కూడా ఆరోగ్యానికి మంచివట. అందుకే వీటిని ఇప్పటికీ అనేక రకాల ఔషధాలలో ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా మామిడి పువ్వులు ఆరోగ్యానికి చాలా మంచివని, ఈ పువ్వులను అనేక రకాల ఔషధాలకు ఉపయోగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. మామిడి పువ్వులలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా కాపాడుతుంది. అందువల్ల ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని నివారిస్తుంది.మామిడి పువ్వులు శోథ నిరోధక, యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటాయి. అవి మొటిమల వంటి చర్మ సమస్యల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి. ఇది చర్మ కాంతిని కూడా పెంచుతుంది.మామిడి పువ్వులలో చాలా పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవి అజీర్ణం, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలను తొలగిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.మామిడి పువ్వులు యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. అవి వాపు వంటి సమస్యలను తగ్గిస్తాయి. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆర్థరైటిస్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఈ పువ్వులు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. దీనివల్ల అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ఇది గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.దగ్గును తగ్గించడానికి మామిడి పువ్వులను కూడా ఉపయోగిస్తారు. ఇది ఆస్తమా, బ్రోన్కైటిస్ మొదలైన శ్వాసకోశ సమస్యల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతుంది. మామిడి పువ్వులలో ఫైబర్ ఉంటుంది. దీన్ని తినడం వల్ల మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు ఈ పువ్వును తినవచ్చు.వేసవిలో చాలా మంది ముక్కు దిబ్బడతో బాధపడుతుంటారు. ఈ సమస్య తరచుగా వేడి వల్ల వస్తుంది. అలాంటి సమయాల్లో మామిడి పువ్వుల సువాసనను పీల్చడం వల్ల ఈ సమస్య నయమవుతుంది. మామిడి పువ్వులలోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను నివారిస్తాయి. ఇది అలసటను కూడా తగ్గిస్తుంది.

## రోజుకు ఎన్ని సార్లు అన్నం తినాలి..?




ప్రతిరోజూ అన్నం తినడం చాలా మందికి సాధారణమైన ఆహారపు అలవాటు. అయితే ఇది ఎక్కువసార్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా మధుమేహం, అధిక బరువు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. మనకు సాంప్రదాయంగా అన్నం ప్రధాన ఆహారంగా ఉంటుంది. దాదాపు ప్రతి భోజనంలోనూ అన్నం ఉంటూనే ఉంటుంది. అయితే రోజుకి ఎక్కువసార్లు అన్నం తినడం వల్ల శరీరానికి ఉపయోగాల కన్నా నష్టాలు ఎక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహం, అధిక బరువు ఉన్నవారు దీనిపై శ్రద్ధ వహించాలి. అన్నం తినగానే శరీరంలో గ్లూకోజ్ స్థాయిలో వేగంగా పెరుగుదల చోటుచేసుకుంటుంది. ఇది గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండటం వలన జరుగుతుంది. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం తరచూ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అనియంత్రితంగా పెరగవచ్చు. ఇది మధుమేహాన్ని ఆహ్వానించడమే కాదు.. ఇప్పటికే ఉన్న వారికి ప్రమాదకరం. డయాబెటిక్ వ్యక్తులు రోజుకి మూడు సార్లు అన్నం తినడం వంటి అలవాట్లను కొనసాగిస్తే రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడం కష్టమవుతుంది. అందువల్ల వారు న్యూట్రీషనిస్ట్ లేదా డాక్టర్లు సూచించిన విధంగా మాత్రమే అన్నాన్ని పరిమిత మోతాదులో తీసుకోవాలి. ఎక్కువ అన్నం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ వృథా కావడం, గ్లూకోజ్ నిల్వలు పెరగడం జరుగుతుంది. అన్నం ఎక్కువగా తినడం వలన శరీరంలో కార్బోహైడ్రేట్లు అధికంగా నిల్వవుతాయి. శరీరం వాటిని శక్తిగా ఉపయోగించకపోతే కొవ్వుగా నిల్వ చేస్తుంది. ఇది పొట్ట చుట్టూ అధిక కొవ్వుగా మారుతుంది. కాలక్రమేణా ఇది స్థూలతకు దారి తీస్తుంది. పొట్ట పెరగడం అనేది ఆరోగ్యపరంగా చాలా సమస్యాత్మకమైన విషయం.ఆహారంలో అధికంగా అన్నం తీసుకుంటే శరీరానికి కావలసిన శక్తికి మించి క్యాలరీలు చేరతాయి. ఫలితంగా అదనపు బరువు వస్తుంది. అదనపు బరువు వల్ల మెటబాలిజం నెమ్మదిగా మారుతుంది. ఇది హార్మోన్ల అసమతుల్యత, గుండె సమస్యలు, థైరాయిడ్ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు మూలకారణం కావచ్చు. బలవంతంగా అన్నం మానేయాల్సిన అవసరం లేదు. అన్నం కూడా శరీరానికి శక్తిని అందించే ముఖ్యమైన ఆహారం. కానీ ఎక్కువ సార్లు తినకూడదు.

## పీరియడ్స్ నొప్పి తగ్గడానికి ఇవి తినండి..! ఫుల్ యాక్టీవ్ గా ఉంటారు..!

నెలసరి సమయంలో మహిళలు అనేక రకాల అసౌకర్యాలకు లోనవుతుంటారు. కడుపు నొప్పి, తలనొప్పి, అలసట వంటి సమస్యలు సాధారణం. అయితే కొన్ని సహజ ఆహార పదార్థాలు ఈ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. మంచి పోషకాలు కలిగిన ఫలాలు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ వల్ల శరీరం ప్రశాంతంగా ఉంటుంది. నెలసరి సమయంలో చాలా మంది మహిళలు తలనొప్పి, కడుపు నొప్పి, అలసట, ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఈ అసౌకర్యాలను కొంతవరకు తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా సహజంగా లభించే కొన్ని ఫలాలు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్ ఈ రోజుల్లో శరీరాన్ని ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడతాయి. నెలసరి నొప్పి సమయంలో శరీరానికి శాంతిని కలిగించే ప్రాకృతిక మార్గాల్లో డార్క్ చాక్లెట్ ఒకటి. ఇందులో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల కండరాల నొప్పిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది ఫీల్ గుడ్ కెమికల్స్ అయిన సిరొటొనిన్‌ను విడుదల చేసేలా చేస్తుంది. దీని ప్రభావంతో మన మనసు కొంత హాయిగా, ప్రశాంతంగా అనిపిస్తుంది.నెలసరి సమయంలో కొంతమందికి గ్యాస్ సమస్య లేదా కడుపు ఉబ్బరంగా అనిపించవచ్చు. అలాంటి సందర్భాల్లో పుదీనా ఆకులతో చేసిన టీ లేదా నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు తాగడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. బీట్రూట్‌లో ఉండే ఐరన్, ఫోలేట్, విటమిన్ సి వల్ల రక్తం శుద్ధి అవుతుంది. ఇది బ్లడ్ సర్క్యులేషన్‌ను మెరుగుపరచి నెలసరి సమయంలో ఎక్కువగా వచ్చే బలహీనత, కండరాల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. బీట్రూట్‌ను సలాడ్ లేదా జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. కిస్మిస్‌లో సహజ చక్కెరలు, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తూ అలసటను తగ్గిస్తాయి. అలాగే పీరియడ్స్ నొప్పి మానడం కూడా వీటివల్ల సాధ్యపడుతుంది. రోజు ఉదయాన్నే కొద్దిగా నానబెట్టి తినడం మంచిది.నెలసరి సమయంలో వచ్చే కడుపు ఉబ్బరం.. డైజెస్టివ్ సమస్యలకు శాంతి కలిగించే ఒక మంచి ఆహారం కీరదోస. ఇది శరీరాన్ని చల్లబరిచి, గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. అలాగే ఇందులో ఉండే నీటిశాతం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. దీనిని పచ్చిమిర్చి లేకుండా తినడం మంచిది.విటమిన్ సి అధికంగా ఉండే ఆరెంజ్ పండు ఈ సమయంలో శక్తిని పెంచుతుంది. ఇది శరీరానికి సహజమైన ఎనర్జీ ఇచ్చే ఫలంగా పరిగణించబడుతుంది.

# సినిమా



## ప్రభాస్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టబోయిన రామ్ చరణ్..

### క్యాచ్ పట్టిన పవన్ కళ్యాణ్

లమెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన తాజా చిత్రం పెద్ది. ఈ మూవీ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతుంది. శ్రీరామనవమి సందర్భంగా మూవీకి సంబంధించిన గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో చరణ్ డైలాగ్స్‌తో పాటు ఆయన పర్ఫార్మెన్స్ అదిరిపోయింది. ఏదైనా నేలమీద ఉన్నప్పుడే చేసేయ్యాలి.. పుడాతామా ఏంటి మళ్లీ అంటూ ఉత్తరాంధ్ర యాసలో రామ్ చరణ్ చెప్పే డైలాగ్స్ కేక పుట్టించాయి.ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో రామ్ చరణ్ కొట్టిన సిక్స్ షాట్ మాత్రం హైలెట్ అని చెప్పాలి. రామ్ చరణ్ క్రీజ్ వదిలి ఫ్రంట్ ఫుట్ వచ్చి హ్యాండిల్ ను నేలకు కొట్టి మళ్లీ లేచి బంతిని బలంగా కొట్టడం గ్లింప్స్‌కి హైలైట్ అని చెప్పాలి. ఇది మెగా అభిమానులకి మంచి ఫీస్ట్‌గా మారింది. అయితే ఈ షాట్ వీడియోకు రకరకాలుగా క్రియేటివ్ వీడియోస్ చేస్తూ షేర్ చేస్తున్నారు. . తాజాగా ఓ నెటిజన్ షేర్ చేసిన క్రియేటివ్ వీడియో అదిరిపోయింది. ప్రభాస్ బౌలింగ్‌లో రామ్ చరణ్ బ్యాటింగ్ చేయగా, దాన్ని పవన్ కళ్యాణ్ క్యాచ్ పట్టుకున్నట్టు చేసిన ఓ మీమ్ తెగ వైరల్ అవుతుంది. ముగ్గురు హీరోలు ఒకే ఫ్రేములో కనిపించే సరికి ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఇదిలా ఉంటే రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాని ఈ సినిమా డిజాస్టర్ అయింది. ఇప్పుడు "పెద్ది" సినిమాపై మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఫస్ట్ షాట్ పేరిట వచ్చిన గ్లింప్స్ ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. 2026 మార్చి 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఏఆర్ రెహమాన్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.చిత్రంలో రామ్ చరణ్ మాస్ అవతార్‌లో కనిపించనున్నాడు. రంగస్థలం తర్వాత తిరిగి రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించిన సినిమా ఇదే కావడంతో మూవీపై అంచనాలు ఏర్పడ్డాయి.






## ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అనుకున్నా..

టాలీవుడ్ లో తెలుగమ్మాయిలు చాలా తక్కువ. ఉన్నవాళ్లలో కూడా రెగ్యులర్ సినిమాలు చేసేవాళ్లు ఇంకా తక్కువని చెప్పొచ్చు. రీసెంట్ గా 'మ్యాడ్ స్క్వేర్'లో లైలా పాత్రలో కనిపించిన అలరించిన ప్రియాంక జవాల్కర్ తెలుగు బ్యూటీనే. అనంతపురంలో పెరిగిన ఈమె.. తాజాగా ఓ ఇంటర్వ్?యరీలో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభంలో అనుభవాల్ని పంచుకుంది. 'నేను సినిమాల్లో ప్రయత్నిస్తున్నానని మా ఇంట్లో తెలుసు. అలా నాకు విజయ్ దేవరకొండ 'ట్యాక్సీవాలా'చిత్రంతో అవకాశమొచ్చింది. అయితే వారం రోజుల షూటింగ్ అయ్యేంత వరకు ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థలో నా మొదటి సినిమా. అసలు ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అని భయంగా ఉండేది.' 'అందుకే షూటింగ్ మొదలైన వారం వరకు ఈ సినిమాలో నేనే హీరోయిన్ ఎవరికీ చెప్పలేకపోయా. కాస్త నమ్మకం రాగానే ఇంట్లో చెప్పాను. అప్పుడు వాళ్లు కూడా సంతోషపడ్డారు. తర్వాత అందరికీ చెప్పుకొన్నాను' అని ప్రియాంక చెప్పుకొచ్చింది. షార్ట్ ఫిల్మ్ తో కెరీర్ మొదలుపెట్టిన ప్రియాంక.. 2017లో 'కలవరమాయే' మూవీతో హీరోయిన్ అయింది. కానీ ట్యాక్సీవాలా చిత్రంతో గుర్తింపు వచ్చింది. తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం, తిమ్మరసు, టిల్లు స్క్వేర్ తదితర చిత్రాలు చేసింది. కాకపోతే ఈమెకు పెద్దగా గుర్తింపు రాలేదు.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ వచ్చేసింది. మైత్రి మేకర్స్ బ్యానర్‌లో వై రవిశంకర్, నవీన్ యేర్నేని ఈ మూవీని నిర్మించారు. ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిష నటించారు. ఇప్పటికే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ తమిళ్ వర్షన్ ట్రైలర్ విడుదలైంది. ఏకంగా 35 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి ట్రెండింగ్‌లో ఉంది. ఫ్యాన్స్‌కు నచ్చే భారీ యాక్షన్ సీన్లు ఈ మూవీలో ఉన్నట్లు తెలుస్తోంది.



# అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం

ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఈ అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించి అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను




ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని ఆరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని, ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో తరతరాలుగా వెనుకబడ్డ జాతులకు న్యాయం జరగాలని కాంక్షించిన వ్యక్తి పూలే అని, ఆయన తనకు గురువని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి పూలే అని, కులవివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాటం చేశారని, అసెంబ్లీలో పూలే విగ్రహం పెడితే సమాజం స్ఫూర్తి పొందుతుందని కవిత అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విగ్రహం కోసం పోరాటం చేస్తామని, ధైర్యంగా ముందుకే వెళ్తాము తప్ప, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని అన్నారు. రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేసి సాధించామని, ఇది తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీఆర్ఎస్ పార్టీ విజయమని చెప్పారు.

## అకీరా బర్త్‌డే రోజే..

## నా చిన్న కుమారుడికి ఇలా జరగడం బాధాకరం

**హైదరాబాద్:** సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో తన చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా.. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు తెలిపారు. 'అరకు పర్యటనలో ఉండగా మార్క్‌శంకర్‌కు గాయాలైనట్లు ఉదయం 8.30గంటలకు ఫోన్ వచ్చింది. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది.

## బీజేపీ బాస్‌గా డీకే అరుణ?

-మొదటిపేజీ తరువాయి

ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని సైతం దగ్గర చేసుకునేందుకు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే ఆలోచనలను పరిశీలిస్తున్నారట. అనుకుంటే ఫ్లోర్ లీడర్ గా ఉన్న మహేశ్వర్ రెడ్డిని పక్కన పెట్టి బీజేపీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేగా ఉన్న పాయల్ శంకర్ ను నియమించే అవకాశాలు ఉన్నట్టు చర్చ సాగుతోంది. డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం ద్వారా మహిళలను సైతం ఆకట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్టు చర్చ సాగుతోంది. మరి జాతీయ నాయకత్వం డీకే అరుణను అధ్యక్షురాలిగా నియమించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# మినాక్షి ఎంట్రీతో మారుతున్న సెంట్రల్ వర్శిటీ సీన్..

**హైదరాబాద్ :** తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారం రోజురోజుకి వివాదాస్పద మవుతోంది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టారన్న వార్తలపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సెంట్రల్ వర్శిటీ విద్యార్థుల నుంచి మొదలుకొని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు, సినీ రంగ ప్రముఖుల వరకు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకం గా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆందోళనతో పాటు విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో వ్యవహారం కాస్త సీరియస్ అయ్యింది. దీంతో రేవంత్ సర్కార్ మంత్రుల కమిటీని వేసి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయిందని.. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయిందనే వార్తలు పొలిటి కల్ సర్కిల్స్ లో విన్పించాయట. సున్నితమైన వ్యవహారాన్ని సీఎం రేవంత్ స్మూత్ గా డీల్ చేయలేదంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో హైకమాండ్ దూతగా.. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మినాక్షి నటరాజన్ ఎంట్రీ ఇచ్చారనేది పార్టీ ఇన్‌సైడ్ టాక్.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ భూముల వివాదంపై సీరియస్ గా దృష్టి సారించారట. హైకమాండ్ దూతగా నేరుగా సచివాలయానికి వెళ్లి మంత్రులతో సమీక్ష నిర్వహించారు మినాక్షి. ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో సమావేశమై కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ఆరా తీశారట.భూముల యాజమాన్య హక్కుల నుంచి మొదలు వివాదం వరకు అన్ని విషయాలను మంత్రులను అడిగి తెలుసుకున్నారట. ఇక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థతో, ఆ తరువాత ప్రజా సంఘాలతో వరుస సమీవేశాలు నిర్వహించిన మీనాక్షీ నటరాజన్ దీనిపై అధిష్టానానికి నివేదిక ఇచ్చేందుకు సిద్దమయ్యారట.ఇంతవరకు బాగానే ఉన్నా..మీనాక్షీ నటరాజన్ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ఆందోళనకు గురిచేస్తోందట. గాంధీ భవన్ కు పరిమితం కావాల్సిన మీనాక్షి.. ఏకంగా అధికారిక సచివాలయానికి రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. భూముల వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది.కానీ కేవలం పార్టీ ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్ మంత్రుల కమిటీతో సమీక్ష నిర్వహించడం? అదీ అధికారిక సచివాలయంలో జరగడం ఏంటని అంతా అవాక్కవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతోనే మీనాక్షీ ఇలా చేశారా.. లేదంటే తనంతకు తానే ఈ నిర్ణయం తీసుకున్నారా అని మంత్రులు ఆరా




తీస్తున్నారంట. అసలు సచివాలయంలో మీటింగ్ వెనుక ఏం జరిగింది.. దానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారంట మంత్రులు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్.. సచివాలయానికి వచ్చి మరీ అధికారిక సమీక్ష నిర్వహించారంటే తమ ప్రభుత్వ సమర్థతపై అధిష్టానానికి నమ్మకం లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. అందులోను భూముల వ్యవహారాన్ని సరైన పద్దతిలో తాము డీల్ చేయలేకపోయామా అన్న డైలమాలోనూ పడ్డారట అమాత్యులు.అయితే మీనాక్షీ నటరాజన్..అధికారిక కార్యక్రమాల్లో కలగజేసుకోవడం.. భూముల వ్యవహారానికే పరిమితం అవుతారా.. లేదంటే ఇకపై అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో ఆమె తలదూరుస్తారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. ఇలా పార్టీ ఇంచార్జీ సచివాలయానికి వచ్చి అధికారిక సమీక్ష నిర్వహించడంతో ఇప్పటికే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని ఆందోళన చెందుతున్న ప్రభుత్వ పెద్దలు, మంత్రులు.. ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారంట.మొత్తానికి భూముల వ్యవహారంలో అధిష్టాన దూతగా మినాక్షి నటరాజన్ ఎంట్రీతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందన్న చర్చ పార్టీ వర్గాల్లోనే ప్రభుత్వంలోనూ చర్చ నడుస్తోంది. పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గాంధీ భవన్ కు పరిమితం కాకుండా సెక్రెటరియేట్ వరకు వచ్చారంటే ప్రభుత్వ సమర్థతపై నమ్మకంలేకనా? లేదంటే తమ పాలనపై ఢిల్లీ పెద్దలకు అనుమానమా అనే ఆందోళన మంత్రుల్లో కనిపిస్తోందంట.. మరి ఈ విషయం ఎటు నుంచి ఎటు వెళ్తుందో చూడాలి..

రాహుల్ ఆరా

మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కూడా కంచ గచ్చిబౌలి భూముల రచ్చను రాహుల్ గాంధీకి చేరవేశారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేయగా.. హరీశ్‌రావు నేరుగా రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. ఈ పరిణామాలతో కంచ గచ్చిబౌలి భూవివాదం ఢిల్లీ ఏఐసీసీ భవనాన్ని టచ్ చేసింది.అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు నేరుగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారట. హెచ్‌సీయూతో రాహుల్‌కు ప్రత్యేక అనుబంధం ఉండటంతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మినాక్షి నటరాజన్‌కు ఫోన్ చేసి విషయంపై ఆరా తీశారట. రాహుల్ గాంధీ ఆదేశాలతో మినాక్షి వెంటనే హైదరాబాద్‌కు వచ్చి మంత్రుల దగ్గర ఆ వివరాలు సేకరించారు.తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మినాక్షి నటరాజన్ వాస్తవానికి ఏప్రిల్ 16న హైదరాబాద్ వచ్చేందుకు షెడ్యూల్ ప్రిపేర్ చేసుకున్నారు. కానీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో ఆగమేఘాల మీద మినాక్షి శుక్రవారం రాత్రే మధ్యప్రదేశ్ నుంచి రైల్లో బయలుదేరి హైదరాబాద్ వచ్చారు. శనివారం మినాక్షి నటరాజన్ మౌనవ్రతం ఉన్నా.. తెలంగాణ సచివాలయంలో మంత్రులతో సమావేశమయ్యారు. హెచ్‌సీయూ భూముల విషయంలో ఏం జరుగుతోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలేంటి? హెచ్‌సీయూ విద్యార్థుల వాదన ఏంటి? ఇలా అన్ని వివరాలను సేకరించారు మినాక్షి నజరాజన్.

## 'రేవంత్, కేటీఆర్ జాన్ జబ్బలు'

-మొదటిపేజీ తరువాయి

ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరూ కలిసే మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ ను కాపాడేందుకే కేటీఆర్ బీఆర్ఎస్ ను బరిలో దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నరు. హెచ్ సీయూ భూములపై దమ్ముంటే సీబీఐ విచారణకు సిద్ధమా?, రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేంద్రంలో ఉన్నది కేసీఆర్, రేవంత్ సర్కార్ కాదు. భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కొనసాగుతోంది. సీబీఐ విచారణకు సిద్ధమైతే హెచ్‌సీయూ భూ కుట్రదారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తాం' అని ధ్వజమెత్తారు బండి సంజయ్.

## జీరో శాతానికి పడిపోయిన జీఎస్టీ వృద్ధిరేటు



-మొదటిపేజీ తరువాయి

సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టుబడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్..

## కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్ :** ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలి అని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్



-మొదటిపేజీ తరువాయి

వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం, మేడ్చల్, మహబూబ్ నగర్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ పోర్టు, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూలుతో సహా మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.